بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 24

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

11 జూన్ 2020, 18 షవ్వాల్ 1441, హి.ఖ 11 ఎహ్సాన్ 1399, హి.శ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَا تُؤۡتُوا السُّفَہَآءَ اَمۡوَالَکُمُ الَّتِیۡ جَعَلَ اللّٰہُ لَکُمۡ قِیٰمًا وَّارۡزُقُوۡہُمۡ فِیۡہَا وَاکۡسُوۡہُمۡ وَقُوۡلُوۡا لَہُمۡ قَوۡلًا مَّعۡرُوۡفًا ○ (النساء:6)

" మీకు ఆధారముగా ఉండ వలయునను అభిప్రాయముతో అల్లాహ్ మీకు ఇచ్చిన ఆస్తిని మూఢులకు అందజేయకుడు. వారికి దాని ఆస్తిలో నుండి భోజనము పెట్టుడు. వారికి వస్త్రముల నిమ్ము. వారికి హితోపదేశము చేయుడు. " (నిసా: 06).

**సహనం, మృదుత్వం, క్షమాగుణం లాంటి ఉత్తమమైన విలక్షణాల స్థానంలో కఠినత్వం ఉండుటను అల్లాహ్ తాలా ఏ విధముగా ఇష్టపడదు. ఒకవేళ నీవు ఈ విలక్షణాలను నీలో కల్గింపజేసుకున్నచో నీవు త్వరగా అల్లాహ్ సామీప్యంను పొందగలరు. కాని భాదకరమైన విషయం ఏమిటనగా జమాఅత్‌లో ఒక భాగం ఇంక ఈ సుగుణాలను అలవర్చుకొనుటలో వెనుకబడి యున్నారు. ఈ వెనుకబాటు తనం వలన కీడు కల్గడమే కాకుండా ఇలాంటి వారు అల్లాహ్ సామీప్యం నుండి దూరం చేయబడుదురు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఈ జమాఅత్‌ను స్థాపించుటలో గల ముఖ్యోద్దేశము కన్నులు, చెవులు, నాలుక మొ॥ అన్ని అవయవాలలో దైవభీతిని ప్రవహింపజేయడం. దైవభీతి తెజస్సును వారి అంతరంగికములో, భాహ్యయంలో ఉద్భవింపజేయడం. పరిణతి చెందిన సుగుణాలు ఉన్నత స్థాయికి చేరవలెను. అనవసరమైన క్రోద, ఉక్రోషంలు ఉండకూడదు. జమాఅత్ అధిక సభ్యులలో ఆవేశమనే లోపము నేటికి కనిపిస్తుంది. చిన్న చిన్న విషయాలకే వారిలో ఈర్షా, అసూయం కల్గుతుంది. అందువలన పరస్పరం తగువు లాడుకొంటారు. ఇలాంటి వారికి జమాఅత్‌లో ఏలాంటి చోటు దక్కదు. ఒక వ్యక్తి దుర్భషలాడు చున్నప్పుడు మరొ వ్యక్తి సంయమనంను పాటిస్తు, ఎలాంటి సమాధానం నివ్వకుండా మౌనం పాటించడంలో వారికి కల్గె ఇబ్బంది ఏమిటో నేటికి నాకు అర్ధం కావడం లేదు. ప్రతి సమాజపు సంస్కరణ ముందుగా గుణగణాల ద్వారనే ప్రారంభమవుతుంది. అందుకై ముందుగా సహనం వహించి సంస్కరణ పొందవలసి వచ్చినను పొందవలెను. అన్నింటి కన్న ఉత్తమమమైన మార్గం ఏమిటనగా ఒకవేళ ఎవరైన దుర్భాషలాడుచున్నచో వారి కొరకు ఓ అల్లాహ్! అతన్ని నీవు సంస్కరించుము, అతని హృదయంలో నాపై అసూయను పెరుగనీయకుము అని హృదయపూర్తిగా అల్లాహ్ సన్నిదిలో దుఆ చేయుము. ప్రపంచానికి ఒక చట్టము ఉన్నట్లు అల్లాహ్ తాలాకు కూడ ఒక చట్టము ఉన్నది. ప్రపంచీకులు తమ చట్టమును వీడుటకు సిద్దముగా లేనిచో మరి అల్లాహ్ తాలా తన చట్టమునకు భిన్నముగా ఎలా నడుచుకొనును. నీలో మార్పు కల్గనంత వరకు అతని దృష్టిలో నీకు ఏ మాత్రం విలువ లేదు. సహనం, మృదుత్వం, క్షమాగుణం లాంటి ఉత్తమమైన విలక్షణాల స్థానంలో కఠినత్వం ఉండుటను అల్లాహ్ తాలా ఏ విధముగా ఇష్టపడదు. ఒకవేళ నీవు ఈ విలక్షణాలను నీలో కల్గింపజేసుకున్నచో నీవు త్వరగా అల్లాహ్ సామీప్యంను పొందగలరు. కాని భాదకరమైన విషయం ఏమిటనగా జమాఅత్‌లో ఒక భాగం ఇంక ఈ సుగుణాలను అలవర్చుకొనుటలో వెనుకబడి యున్నారు. ఈ వెనుకబాటు తనం వలన కీడు కల్గడమే కాకుండా ఇలాంటి వారు అల్లాహ్ సామీప్యం నుండి దూరం చేయబడుదురు.

మానవులందరి స్వభావం ఒకేలా ఉండదనుననది కూడ వాస్తవమే. అందువలనే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ లో "**కుల్లున్ యాఅమల్ అలా షాకిలతిహి**" (బనీ ఇస్రాయీల్: 85) అని తెల్పెను. అనగా మానవుడు ఒక లక్షణంలో శ్రేష్ఠుడైనచో మరో లక్షణములో బలహీనుడు గానే యుండును. ఒక విషయంలో సజ్జనునిగా ప్రవర్తించినచో మరో విషయంలో అల్పునిగా వ్యవహరించును. కాని ఈ విషయాల వలన మానవుని సంస్కరణ సాధ్యము కాదని మనము ఖచ్చితముగా చెప్పలేము.

"ఖుల్క్" అనగా మృదుత్వపు సంభాషణ అని మాత్రమే అర్ధం కాదు. "ఖల్క్" మరియు "ఖుల్క్" అనే రెండు పదాలు గలవు. కన్నులు, ముక్కు, చెవులు మొ॥నవి భాహ్యమైన అవయవాలు. వీటి వలనే మానవుడిని అందగాడిగా గుర్తించడం జరుగుతుంది. వీటినే ఖల్క్ అంటారు. కాని దీనికి భిన్నంగా అంతరంగిక సామర్ధ్యములను ఖుల్క్ అందురు. ఉదా॥ విజ్ఞానం, వివేకం, సహనం, ధైర్యం, క్షమాపణ వంటి మొ॥నవి. ఇలాంటి అంతరంగిక శక్తులన్నియు ఖుల్క్‌లోని భాగాలే. అంతేగాకా ఖుల్క్‌కు ఖల్క్‌పై ప్రాధాన్యత ఎందుకు ఉన్నదనగా ఖల్క్ అనగా భాహ్య శరీర అవయవాలు కావున ఒకవేళ వాటిలో ఏదేని లోపము ఉన్నచో ఆ లోపమును వైద్యం ద్వారా పూర్తి లోపరహితంగా మనము చేయలేము. ఇందుకు ఉదా॥ ఒకవేళ ఏవరి చేయి అయిన చిన్నగానే జన్మత వచ్చినచో దానిని మనము పొడుగుగా చేయలేము. కాని ఖుల్క్‌లో ఏదైన లోపము ఉన్నచో దానిని మనము సంస్కరించుకో వచ్చును.

అఫ్లాతూన్ కు దివ్యదృష్టికి చెందిన విజ్ఞానంలో చాలా ప్రావీణ్యత గలదని చెప్పుతుంటారు. అతడు తన ద్వారం వద్ద ఒక ద్వార పాలకుడిని నియమించి ఏవరైన నన్ను కలుసుకొనుటకు వచ్చినచో ముందుగా నీవు అతని రూపంను నాకు తెలుపుమని ఆదేశించెను. ఆ రూపు రేఖల ఆనవాళ్ళను చూసి అతడు కలుసుకొనుటకు అర్హుడని భావించినచో అతనికి ప్రవేశించుటకు అనుమతి నిచ్చేవాడు, లేనిచో అతనికి అనుమతి నిచ్చేవాడు కాదు. ఒక సంధర్భములో ఒక వ్యక్తి అతనిని కలుసుకొనుటకు రాగా, ద్వార పాలకుడు అతనిని గూర్చిన రూపు రేఖలను అదేశాను సారం వినిపించి అనుమతిని అడుగగా అతనికి అనుమతి నివ్వక తిరస్కరించెను. అందుకు ఆ వ్యక్తి అతడు నా గూర్చి భావించుకున్నది వాస్తవమే కాని నేను అంతరంగిక సామర్ధ్యంతో నన్ను నేను సంస్కరించుకున్నాను అని తెలుపుమని ద్వారపాలకునితో మరల సందేశము పంపెను. అప్పుడు అఫ్లాతూన్ కలుసుకొనుటకు అనుమతి నిచ్చెను. కావున తెల్పునది ఏమనగా ఖుల్క్‌ను మనము సంస్కరించు కోవచ్చును. ఒకవేళ మార్పునకు అవకాశం లేనిచో ఇది దౌర్జన్యంగా పేర్కొనబడును. అందుకై దుఆ మరియు ఆచరణల ద్వారా ప్రయత్నించినచో అందులో మనము సాఫల్యమును పొందవచ్చును. ఆచరణ ఏవిధముగా ననగా ఒకవేళ ఎవరైన పిసినారి తనంను కల్గియున్నచో వారు కొద్ది కొద్దిగా ఖర్చు చేయగలరు. అందుకు అనుగుణంగా తన మనస్థత్వంను మార్చుకోవలెను. చివరికి కొన్ని రోజుల తరువాత తన మనస్థత్వంలో ఒక గొప్పమార్పును గుర్తించును. తద్వారా అతని లోభితనం నెమ్మది నెమ్మదిగా దూరమవును. అవలక్షణాలు దైవం మరియు భక్తుని మధ్య నిలుచే ఒక అడ్డుకట్ట వంటివి.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

## ఖుత్బా ఈదుల్ పితర్

ఒక సందర్భమున ఒక పండుగ రోజు పండుగ జరుపుకునే వారు వివిధ రకాలుగా వుంటారని, ఆయా రకముల ప్రకారము పండగలు కూడ భిన్నముగా వుండును. ఏ ఏ రకములను అల్లాహ్ తఆలా ఆమోదించును. అనగా వారిలో నిజమైన పండుగ ఎవరిది అగుననూ అంశమును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ప్రస్తావించారు. దీని ద్వారా పండుగ వివేకము, తత్వము కూడ అర్థమగును. తమను సంస్కరించుకొనడంతో పాటు నిజమైన పండుగ జరుపుకొనుటకు ప్రయత్నించు వైపు కూడ శ్రద్ధ కలుగును. ఈ అంశమును ఆధారంగా చేసుకొని నేడు నేను కొన్ని విషయములను తెలిపెదను.

మానవుని జీవితము అలవాట్ల, మనోభావాల సంకలనం. అనగా ప్రత్యేకంగా తమ సామాజిక జీవితము గడుపుటకు, ధార్మిక జీవితము గడుపుటకు మానవుని జీవితము అధికంగా ఈ రెండు విషయములను ఆవహించుకొని వుండును. సామాజిక ఆచారములు, అనేక పనులను మానవుడు మనోభావాలు, అలవాట్ల ప్రభావము వల్లనే చేస్తుంటాడు. పండుగ వాస్తవికత గురించి తెలియని వారు చాలా మంది వుంటారు. ఒక అలవాటు ప్రకారము జరుపుకుంటారు. పండుగ జరుపుకుంటుండగా తల్లి దండ్రులను చూసి వుంటారు. ఏ సమాజములో వుంటున్నారో వారిని పండుగ జరుపుకుంటున్నట్లు చూసి వుంటారు. అందుకే మేము ముస్లిములమైనందున అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశమును పాటిస్తు పండుగ చేసుకుంటున్నామని అందురు. లేదా ధార్మిక మాటలు మాట్లాడుకునే అలవాటైపోయినది. ఆయా సమాజము వలన, ఆయా మాటలను విన్నందున కొన్ని మాటలు మానవుడు మాట్లాడుతుంటాడు. మేము ఏమి అంటున్నాము, మేము ఎందుకు అంటున్నాము అనే యదార్థము తెలియకుండానే మాట్లాడుతుంటారు. మేము మా మాటలు మాట్లాడుతున్నాము, ఎందుకు మాట్లాడుతున్నాము, వీటి వివేకమేమిటి అని ఆలోచించరు. పండుగ రోజు స్నానమారించి, మంచి దుస్తులు ధరించి, పండుగ ప్రాంగణమునకు చేరుటయే సరిపోతుందని భావిస్తారు. ప్రస్తుతం వాటిపై కూడ ఆంక్షలున్నవి. ప్రజలు స్నానమారించి ఇంట్లోనే నేడు పండుగ జరుపుకొంటున్నారు. కొన్ని ప్రదేశములలో నిబంధనలతో కూడిన అనుమతి గలదు. కావున కొన్ని నిబంధనలతో అక్కడ పండుగ నమాజులు చదివినారు, చదువుదురు కూడ. సారాంశమేమనగా పండుగ ఉద్దేశమేమటి? పండుగ అనగానేమి? దీని ప్రయోజనములు ఏమిటి? నేడు మనము పండుగ జరుపుకొంటున్నాము, మన పండుగ నమాజ్ అయినదా లేదా? అని గ్రహించరు. ఆనందమును పండుగ అంటారని గుర్తుంచుకోవలెను. మనిషి ఒక విషయములో సఫలము పొందినప్పుడు ఆనందము కలుగుతుంది. సఫలము లభించనిచో ఆనందపడే బుద్ధిహీనుడు ఎవడుండును. అసఫలము వలన రోధించును. కావున పండుగను కూడ ఇదే తరహాలో చూడవలెను. ఒకరు పండుగ జరుపుకున్నప్పుడు వాస్తవానికి అతడు తన సఫలమును ప్రకటించును. సఫలమును ప్రకటిస్తున్నప్పుడు సఫలము ఏమిటి? అతనికి సఫలము పూర్తిగా లభించి, పండుగ జరుపుకొనుటకు అతడు అర్హత సాధించాడా? అనే విషయమును ప్రతి ఒక్కరు గమనించవలెను. ఒక రోజును మనము నిర్ణయించుకొని, ఆ రోజు మంచి వస్త్రములు ధరించి, రుచికరమైన భోజనము చేసి, బాహ్యముగా అలంకరించుకొని, అల్లరి చేస్తూ విందులు సేవించి, ఇతరులకు విందులు ఇచ్చినాము, ఇందుకు కొంతైనా ఖర్చు చేస్తాము. ఈ పనులన్ని ఉచితముగా కాలేవు. ఏ పండుగలో మనము కేవలం ఖర్చు చేస్తామో, అది మనకు ఏమియును ఇవ్వనప్పుడు అది పండుగ ఎలా అగును, మనము ఏమైనా పొందినామా లేక తాత్కాలిక ఉత్సాహమేనా అనే విషయమును గ్రహించవలెను. మనకు కొంత ప్రసాదించినదే పండుగ అనబడును. అది అంతర పండుగ, ఆధ్యాత్మికమైన పండుగ. మన ఆత్మ దాహమును తీర్చినదే, మనకు ఏమైనా ప్రసాదించినదే పండుగ. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటయే ఒక ముస్లిం కొరకు అన్నిటికంటే పెద్ద సంపద అగును, కావలెను. ఇదే నిజమైన పండుగ. ఎందుకనగా ఇందులో సఫలము కనిపిస్తుంది. ఉపవాసములు ఆమోదించబడినవని శుభవార్త అందించుటకే అల్లాహ్ తఆలా ఉపవాసముల తర్వాత ఈ పండుగను పెట్టెను. వాస్తవముగా మన ఉపవాసములు ఆమోదించబడినవా, యదార్థముగా మనకు తనను ప్రార్థించుటకు అనుగ్రహించాడా, మన ప్రార్థనలు నిజముగానే ఆమోదించబడ్డాయా అని గమనించవలసిన అవసరమున్నది. ఏ ప్రార్థనలు చేయు అనుగ్రహము మనకు లభించినదో అవి ఆమోదించబడినవో లేదో ఎవరికి తెలుసు. కొన్ని ప్రార్థనలు ఆమోదించబడవు. ఒక వ్యక్తి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షములో త్వర త్వరగా నమాజ్ చదివెను. అతడు నమాజ్ ముగించుకున్న తర్వాత నువ్వు మరల నమాజ్ చదువుము, నీ నమాజ్ ఆమోదించబడలేదని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచించారు. అతడు మరల తొందర తొందరగా నమాజ్ చదివెను. నువ్వు మరల నమాజ్ చదువుము, నీ నమాజ్ ఆమోదించబడలేదని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. అతడు మరల నమాజ్ చదివెడను. అతనికి మరల అలాగే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచించారు. ఎలా నమాజ్ చదవవలెనని అతడు ఆడిగెను. నెమ్మదిగా, ప్రశాంతంగా చదవమని వారు సల్లల్లాహు అలైహి వసల్లం సూచించారు. కావున ఇది నిజమైన నమాజ్. ఇదే విధంగా మనము చదవవలెను. దాసుల హక్కులను చెల్లించని వారి ప్రార్థనలు కూడ ఆమోదించబడవు.

కొన్ని ప్రార్థనలు ఆమోదించబడనట్లే కొందరు వ్యక్తుల ఉపవాసములు కూడ ఆమోదించబడవు. ఉపవాసములలో దైవ హక్కులతో పాటు దాసుల హక్కులు చెల్లించు ఆదేశము మేరకు మనము వాటిని చెల్లించనిచో ఏ విధంగా ఉపవాసములు ఆమోదించబడును. అనారోగ్యము, సముచితమైన కారణము వలన కొందరికి ఉపవాసముల నుండి మినహాయింపు లభించును. ఈ అనుమతి అల్లాహ్ తఆలా ఆదేశముతో లభించినది. కాని వారు ఇతర విధులు, అదనపు పుణ్యములను దైవభీతితో చేస్తుంటారు. కనుక వారు ఉపవాసములు వుండకున్నను అల్లాహ్ తఆలా వారిని పుణ్యము నుండి దూరముచండు. ఇటువంటి వారు పండుగను సైతం దైవభీతితోనే జరుపుకుంటారు. కనుక అల్లాహ్ తఆలా వారి హృదయములను చూచి వారి ఖాతాలో నిజమైన పండుగ ఆనందమును లభించును. కొందరు ఉపవాసముండె శక్తి వున్నను ఉపవాసములుండరు. కాని అందరికంటే ఎక్కువ తమకే ఉపవాసముల వలన బలహీనత కలుగుతున్నట్లు ఇఫ్తార్ ఎంతో ఉత్సాహముతో చేస్తుంటారు. కాని అడిగినచో ఇట్లందురు. ఫలానా ఫలానా కారణము వలన ఉపవాసములు వుండలేక పోయాము, ఫలానా ఫలానా వ్యాపారము వలన లేదా పని భారము వలన నమాజులు కూడ సరిగ్గా చదవలేక పోయాము, అదనపు నమాజులు సలుపుటకు కూడ నిద్ర లేవలేక పోయాము. గాఢమైన నిద్ర వస్తుండెను, ఫలానా ఆదేశములను కూడ పాటించలేక పోయాము. ఇఫ్తారి కూడ చేయకున్నచో మేము పక్కా అవిశ్వాసులమై పోయే ప్రమాదముంది. ఈ విషయము ఆధారంగా ప్రజలు వివిధ హాస్య వాక్యములను కల్పించుకొన్నారు. సోషల్ మీడియాలో ఇప్పుడు అవి చక్కర్లు కొడుతున్నవి. పాత కాలము నుండే ఇవి కొనసాగుతున్నవి. ఇటువంటి ప్రజలు కూడ వుంటారు. ఇది కేవలం హాస్య వాక్యముల వరకే పరిమితం కాదు. నిజంగా ఇటువంటి వారుంటారు. పండుగ రోజు అందరికంటే ముందుగా వచ్చి వీరే పాల్గొంటారు. బహుశ పండుగ భావము వీరికి మాత్రమే తెలిసి వుండి వచ్చును. కాని ఇటువంటి మోసముల వలన అల్లాహ్ తఆలా మోసపోడు. మనకు సైతం ఎలాంటి స్వప్రయోజనము కలుగదు. కావున మనము మన హృదయముల పట్ల గమనించవలెను. మన పండుగ ఎలా జరిగింది? అని ఆలోచించవలెను. పండుగలు సాధారణంగా మూడు రకాలు. తన పోషకుడైన అల్లాహ్‌ను కలిసేందుకు ప్రయత్నించిన వ్యక్తి పండుగ ఒకటి.

(10వ పేజిలో చదువ గలరు)

# జుమా ప్రసంగం

నేడు నేను ఒక బద్రి అనుచరులైన హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అర్త్ బిన్ జందలాహ్ రజియల్లాహు తఆలా అన్హు గురించి ప్రస్తావించెదను. హజ్రత్ ఖబ్బాబ్ రజి బనూ సాద్ బిన్ జైద్ తెగకు చెందినవారు. వీరి తండ్రి పేరు అర్త్ బిన్ జందలహ్ కాగా, వారి ఉర్ఫ్ అబూ అబ్దుల్లాహ్. మరి కొందరి దృష్టిలో అబూ ముహమ్మద్, అబూ యహ్యా అని కూడ పిలువ బడేవారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచారమును స్వీకరిస్తు అందరి కంటే మొదలు ఈ క్రింది వ్యక్తులు తమ ఇస్లాంను ప్రకటించారు. హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఖబ్బాబ్ రజి, హజ్రత్ సుహైబ్ రజి, హజ్రత్ బిలాల్ రజి, హజ్రత్ అమ్మార్ రజి, హజ్రత్ సుమయ్యాహ్ తల్లి రజి, హజ్రత్ అమ్మార్ రజిలు.

హజ్రత్ ఖబ్బాబ్ రజి కమ్మరి పని చేసేవారు. ప్రత్యేకించి ఖడ్గములు తయారు చేసేవారు. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అమితముగా ప్రేమించేవారు. వారి వద్దకు వచ్చిపోయేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖబ్బాబ్ రజి వద్దకు వచ్చిపోయేవారనే విషయం తెలుసుకున్న వారి యజమానురాలు వేడి వేడి ఇనుప రాడుతో హజ్రత్ ఖబ్బాబ్ రజి తలపై వాతలు పెట్టేది. ఈ విషయమై హజ్రత్ ఖబ్బాబ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఫిర్యాదు చేయగా, ఓ అల్లాహ్ ! ఖబ్బాబ్‌కు సహకరించుము అని హుజూర్ (స) దుఆ చేసినారు. హుజూర్ (స) చేసిన దుఆల ఫలితముగా వారి యజమానురాలైన ఉమ్మే అన్మార్ తలకు ఏదో ఒక జబ్బు అంటుకుంది.

హజ్రత్ ఉమర్ గారి ఖిలాఫత్ కాలంలో హజ్రత్ ఖబ్బాబ్ రజి గతంలో తాను అనుభవించిన బాధలను గూర్చి తెలియ జేయడం జరిగింది. అప్పుడు వారిని తమ వీపును చూపించమని కోరగా, వారు తమ వీపుపై ఉన్నటు వంటి వస్త్రాన్ని తొలిగించారు. వారి వీపు మొత్తం కుష్టిరోగికి ఉన్నట్లుగా తెల్లని గుర్తులు గలవు.

ఒకసారి ప్రారంభములో ఇస్లాంను స్వీకరించినటు వంటి ఖబ్బాబ్ రజి అనబడే బానిస వీపు వస్త్రం లేకుండ ఉండగా వారి మిత్రులు వారి వీపును చూశారు. వారి వీపుపై ఉన్నటు వంటి చర్మము మానవుల చర్మము వలే లేకుండెను. జంతువుల చర్మము వలె ఉండెను. వారు భయపడి మీకు ఇదేమి జబ్బు అని వారిని అడిగి తెలుసుకోగా, అందుకు ఇది జబ్బుకాదు. ఇది ఆనాటి ఒక జ్ఞాపకం. ఇస్లాంను స్వీకరించిన బానిసలను అరబ్‌కు చెందిన ప్రజలు మక్కా వీధులలో కఠినమైన, మొనతేలిన రాళ్ళపై నుండి లాగుకెళ్ళేవారు. నిర్వీర్యాముముగా మాపై దౌర్జన్యం చేసేవారు. ఆ దౌర్జన్యాల ఫలితముగానే నా వీపుపై గల చర్మము ఈ విధముగా మారిందని సమాధానమిచ్చారు.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖబ్బాబ్ రజి మరియు హజ్రత్ ఖరాష్ బిన్ సమా గారి స్వతంత్ర బానిస హజ్రత్ తైమీమ్ రజి గారి మధ్య సోదర బాంధవ్యమును ఏర్పర్చినారు.

హజ్రత్ ఖబ్బాబ్ రజి బదర్ మరియు ఉహద్ మరియు ఖందఖ్ లతో పాటు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి అన్ని యుద్ధాలలో పాల్గొన్నారు.

హజ్రత్ ఖబ్బాబ్ హిజ్రి 37వ సంవత్సరములో 73 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 08 మే 2020 ( 08 హిజ్రత్ 1399 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్‌లో ప్రసంగించిన జుమా ప్రసంగం.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు నేను ఒక బద్రి అనుచరులైన హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అర్త్ బిన్ జందలాహ్ రజియల్లాహు తఆలా అన్హు గురించి ప్రస్తావించెదను. హజ్రత్ ఖబ్బాబ్ రజి బనూ సాద్ బిన్ జైద్ తెగకు చెందినవారు. వీరి తండ్రి పేరు అర్త్ బిన్ జందలహ్ కాగా, వారి ఉర్ఫ్ అబూ అబ్దుల్లాహ్. మరి కొందరి దృష్టిలో అబూ ముహమ్మద్, అబూ యహ్యా అని కూడ పిలువ బడేవారు. మూర్ఖత్వ కాలములో వీరిని పట్లుకొని బానిసగా మార్చి మక్కాలో అమ్మివేయబడ్డారు. వీరు ఉత్బ బిన్ ఘజ్వాన్ వద్ద బానిసగా ఉండేవారు. కొందరి దృష్టిలో ఉమ్మె అమ్మార్ ఖుజాఇఅ వద్ద బానిసగా ఉండేవారు. వీరి తెగ బనూ జుహ్‌రహ్‌కు మిత్రపక్షముగా ఉండేది. ఇస్లాంను ఆరంభములోనే స్వీకరించిన అనుచరులలో వీరు ఆరవ అనుచరులు. వీరు తమ ఇస్లాంను ప్రకటించినందున తీవ్రమైన కఠిన ఇబ్బందులను, బాధలను ఎదుర్కొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారె అర్ఖమ్‌నకు వచ్చి అచట ప్రచారము మొదలు పెట్టక ముందే హజ్రత్ ఖబ్బాబ్ రజి ఇస్లాం స్వీకరించారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా ఇలి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 121-122, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (అల్ అసాబహ్ ఫిత్తమీజి స్సహాబ, సంపుటి 2, పుట 221, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995) ( అల్ ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 2, పుట 147, ఖబ్బాబ్ బిన్ అర్త్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ముజాహిద్ ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచారమును స్వీకరిస్తు అందరి కంటే మొదలు ఈ క్రింది వ్యక్తులు తమ ఇస్లాంను ప్రకటించారు. హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఖబ్బాబ్ రజి, హజ్రత్ సుహైబ్ రజి, హజ్రత్ బిలాల్ రజి, హజ్రత్ అమ్మార్ రజి, హజ్రత్ సుమయ్యాహ్ తల్లి రజి, హజ్రత్ అమ్మార్ రజి, కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తఆలా వారి చిన్నాన అబూతాలిబ్ ద్వారా రక్షించెను. హజ్రత్ అబూబకర్‌ను స్వయంగా వారి జాతి వారు రక్షించారు. ఈ రచయిత ఒక వ్యంగ పద్ధతిలో వ్రాస్తున్నాడు. కాని ఈ విషయము చాలా ముఖ్యమైనది. బహుశః అతనికి ఈ విషయము గుర్తుకు రాలేదు కావచ్చును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను వారి చిన్నాన రక్షించాడని అతడు వ్రాసెను. అయినను స్వయంగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్యారాధుల వలన హింసలకు గురి కాకుండా వుండలేక పోయారు. అలాగే హజ్రత్ అబూబకర్ కూడ సురక్షితంగా వుండలేక పోయారు. ఇందుకు చరిత్ర సాక్ష్యముగా వున్నది. వారిని కూడ వివిధ రకాల దౌర్జన్యములకు గురి చేశారు. వాస్తవానికి హజ్రత్ అబూతాలిబ్‌తో పాటు ఇతరులందరు వీరి హింసలకు గురైనారు. అనంతరం ఈ లేఖకుడు ఇట్లు వ్రాస్తున్నాడు. వీరు సురక్షితంగా వున్నారు. కాని నేను చెప్పినట్లు ఇది అతని ఒక రకమైన ఆలోచన. కాని హజ్రత్

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సురక్షితంగా లేకుండిరి, హజ్రత్ అబూబకర్ రజి కూడ సురక్షితంగా లేకుండిరని చరిత్ర చెబుతుంది. ఏది ఏమైనప్పటికి ఈ లేఖకుడు ఇట్లు వ్రాస్తున్నాడు. వీరిద్దరు సురక్షితంగా వున్నారు. కాని మిగతా వారందరికి లోహపు కడియములు తొడిగించ బడెను. మండుచున్న ఎండలో వారిని నిలబెట్టేవారు. అల్లాహ్ తఆలా కోరినంత వరకు వారు సూర్యుని తాపాన్ని భరించారు. ఘ’అబ ఇట్లనిరి. హజ్రత్ ఖబ్బాబ్ రజి చాలా సహనమును పాటించారు. ఇస్లాంను తిరస్కరించాలనే అవిశ్వాసుల ఒత్తిడిని వారు అంగీకరించ లేదు. కావున అవిశ్వాసులు వారి వీపులపై వేడి వేడి రాళ్లు పెట్టారు. తుదకు వారి వీపుల నుండి మాంసము కరిగిపోయినది. ఈ కథనము మొత్తం ఉస్‌దుల్ ఘాబలోనిది. (ఉసదుల్ ఘాబతు ఫి మఅరుఫతు స్సహాబతు సంపుటి 2, పుట 147, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హజ్రత్ ఉమర్ రజి ఇస్లాం స్వీకరించిన సందర్భమున హజ్రత్ ఖబ్బాబ్ రజి గారి ఒక సంఘటన జరిగినది. దీనిని వివరముగా ప్రస్తావిస్తు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇట్లు తెలిపారు. హజ్రత్ హంజ రజి ఇస్లాంను స్వీకరించి కొద్ది రోజులు మాత్రమే అయ్యెను. అల్లాహ్ తఆలా ముస్లిములకు మరో సంతోషకరమైన సంఘటన చూపించెను. అనగా అప్పటి వరకు ఇస్లాం పట్ల బద్ధ శత్రువుగా వున్నటు వంటి హజ్రత్ ఉమర్ ఇస్లాంలో ప్రవేశించారు. వారి ఇస్లాం స్వీకరణ సంఘటన చాలా ఆసక్తికరంగా వుంటుంది. చాలా మంది ఇప్పటికే విన్నారు కూడ, చదివారు కూడ. వారు ఈ విషయమును ప్రస్తావించారు. నేను కూడ ప్రస్తావించెదను. వారి చరిత్ర కొరకు దీనిని ప్రస్తావించుట చాలా ముఖ్యము. హజ్రత్ ఉమర్ రజి స్వభావ రీత్య అధిక కఠినత్వము కల్గి ఉండేవారు. కాని ఇస్లాం పట్ల ఉన్నటువంటి ఆగ్రహము దానిని మరింత పెంచెను. కావున వారి ఇస్లాం కంటే ముందు పేద, బలహీన ముస్లిములు ఇస్లాంను స్వీకరించి నందున వారిని ఉమర్ రజి తీవ్ర ఇబ్బందులకు గురి చేసేవారు. వారిని బాధ పెడ్తూ పెడ్తూ చివరికి అలసిపోయిరి. వారు ఇస్లాంను విడిచి పెట్టే పరిస్థితి ఎలాగూ కనిపించ నందున ఈ పీడనమునకు కారకులైన వారినే అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనే ఎందుకు అంతమొందించకూడదనే ఆలోచన వారికి కలిగెను. ఈ ఆలోచన రాగానే వారు ఖడ్గము చేత పట్టుకొని ఇంటి నుండి బయలు దేరి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అన్వేషించ సాగిరి. నగ్న ఖడ్గమును తీసుకొని వెళ్తుండగా మార్గములో వారిని ఒక వ్యక్తి చూచి ఇట్లడిగెను. ఉమర్! ఎక్కడికి వెళ్తున్నావు? ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను అంతమొందించుటకు వెళ్తున్నాని ఉమర్ సమాధానమిచ్చెను. నువ్వు ముహమ్మద్‌ను హతమార్చి బనూ అబ్దె మున్నాఫ్‌లతో సురక్షితంగా వుండగలవా? అని అతడడిగి ఇట్లనెను. కాస్త నువ్వు నీ ఇంటి వార్త తెలుసుకో. నీ సోదరీ, బావ ఇస్లాం స్వీకరించారు. హజ్రత్ ఉమర్ రజి వెంటనే తిరిగి తమ సోదరి ఫాతిమా ఇంటి దారి పట్టిరి. ఇంటికి సమీపములో చేరగా లోపలి నుండి పవిత్ర ఖుర్‌ఆన్ పఠన శబ్దము వినిపిస్తుండెను. అప్పుడు ఖబ్బాబ్ రజి బిన్ అల్ అర్త్ ఎంతో మధుర స్వరములో చదువు చుండిరి. ఈ స్వరము వినగానే ఉమర్ కోపము మరింత పెరిగెను. కావున వేగంగా ఇంట్లోకి ప్రవేశించారు. కాని వారి చప్పుడు వినగానే ఖబ్బాబ్ రజి తక్షణమే దాక్కొనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ పుటలను ఎక్కడో ఒక చోట ఫాతిమా దాచి పెట్టిరి. హజ్రత్ ఉమర్ రజి సోదరి పేరు ఫాతిమా. మీరు కూడ ధర్మభ్రష్టులైనారని నేను విన్నాని హజ్రత్ ఉమర్ గద్దిస్తు వారిని ప్రశ్నించిరి. ఇలా అడిగి తమ బావ సయీద్ బిన్ జైద్‌పై చెయ్యి చేసుకోసాగిరి. ఫాతిమా తమ భర్తను కాపాడుకొనుటకు ముందుకు రాగా ఆమెకు గాయాలైనవి. కాని ఫాతిమా ధైర్యముతో ఇట్లనెను. అవును మేము ఇస్లాం స్వీకరించాము, నువ్వు చేయగలిదింది చేసుకో. ఇక మేము ఇస్లాంను వీడలేము. హజ్రత్ ఉమర్ రజి చాలా కోపగ్రస్తుడే అయినను, ఆ కోపం వెనుక ప్రేమ, నిర్మలత కూడ తొణికిసలాడుతుండెను. అది కొన్ని సార్లు బహిర్గతమయ్యేది. ధైర్యముతో తన సోదరి చెప్పిన మాట విన్న తర్వాత తల పైకి లేపి చూడగా ఆమె రక్తముతో ముద్దయ్యెను. ఈ దృశ్యము ఉమర్ రజిపై ఒక ప్రత్యేక ప్రభావము చూపెను. కొంచెం మౌనము పాటించిన తర్వాత మీరు చదువుతున్న శాసనము నాకు చూపమని అనిరి. నువ్వు ఈ పుటలను వ్యర్థము చేయుదువు, కావున నేను చూపనని ఫాతిమా బదులిచ్చెను. ఉమర్ రజి ఇట్లు సమాధానమిచ్చిరి. లేదు నేను వృథా చేయను. తప్పక తిరిగిస్తాను. ఫాతిమా ఇట్లనిరి. కాని నువ్వు పరిశుభ్రముగా లేవు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను పరిశుభ్రముగా వున్నప్పుడు మాత్రమే ముట్టుకోవలెను. కావున ముందు నువ్వు స్నానమాచరించు, అనంతరం చూడగలవు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. స్నానము చేసినచో హజ్రత్ ఉమర్ కోపము పూర్తిగా చల్లబడునని, అనంతరం వారు నిర్మలమైన మనసుతో ఆలోచించగలరని బహుశః ఆమె ఆలోచించారు కావచ్చును. ఉమర్ స్నానము చేసిన తర్వాత ఫాతిమా ఖుర్‌ఆన్ పేజీలను వారి ముందుంచిరి. వారు తీసుకొని చూడగా తాహా అధ్యాయములోని ఆరంభ సూక్తులవి. హజ్రత్ ఉమర్ ఒక గంభీర హృదయముతో వాటిని చదవడం మొదలు పెట్టిరి. ఒక్కొక్క అక్షరము ఈ సత్య స్వభావికుని హృదయములో దిగుతు తమ ప్రభావము చూపుతుండెను. చదువుతు చదువుతూ హజ్రత్ ఉమర్ ఈ సూక్తి వరకు చేరుకున్నప్పుడు.

اِنَّنِیۡۤ اَنَا اللّٰہُ لَاۤ اِلٰہَ اِلَّاۤ اَنَا فَاعۡبُدۡنِیۡ ۙ وَ اَقِمِ الصَّلٰوۃَ لِذِکۡرِیۡ ﴿۱۵﴾
اِنَّ السَّاعَۃَ اٰتِیَۃٌ اَکَادُ اُخۡفِیۡہَا لِتُجۡزٰی کُلُّ نَفۡسٍۭ بِمَا تَسۡعٰی ﴿۱۶﴾

(తాహా: 15-16)

అనగా నేను నిశ్చయముగా అల్లాహ్‌ను. నాకు తప్ప మరో ఆరాధ్యదైవము లేదు. కనుక నీవు నన్నే ఆరాధించుము. నా స్తోత్రమునకు ప్రార్థనలను (నమాజ్‌ను) స్థిరపరచుము. పునరుత్థాన దినము నిశ్చయముగా రానున్నది. సమీపములోనే దానిని నేను బహిర్గతమొనర్చ వచ్చును. (ఆ దినమున) ప్రతి ఆత్మకు దాని కర్మానుసారము ప్రతిఫలము ఇవ్వబడును.

హజ్రత్ ఉమర్ రజి ఈ సూక్తి చదివినప్పుడు వారికి జ్ఞానోదయం కలిగెను. నిద్రిస్తున్న వారి సత్యస్వభావము నిద్రలేచెను. కావున వారు నిస్సంకోచంగా ఇట్లనిరి. ఇదెంతటి విచిత్రమైన, పవిత్ర శాసనము. ఖబ్బాబ్ రజి ఈ పదములు వినగానే సత్వరమే బయటికి వచ్చి అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలిపి ఇట్లనిరి. ఇది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ ఫలితమే. అల్లాహ్ ప్రమాణము! వారిని ఇట్లు దుఆ చేస్తుండగా నేను నిన్ననే విన్నాను. ఓ అల్లాహ్! ఉమర్ ఇబ్నుల్ ఖత్తాబ్ లేదా అమర్ బిన్ హాశ్శామ్ అనగా అబూజహల్‌లో ఒకరికి తప్పక ఇస్లాం అనుగ్రహించుము. ఇప్పుడు హజ్రత్ ఉమర్ కొరకు ఒక్కొక్క క్షణం భారమగుతుండెను. ఈ శాసనము చదివిన తర్వాత, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని గుర్తించిన తర్వాత ఇక్కడ నిలబడుట వారికి కష్టతరమగుతుండెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇప్పుడెక్కడున్నారో నాకు వెంటనే చెప్పమని వారు ఖబ్బాబ్ రజిను అడిగిరి. కాని వారు తీవ్ర ఆందోళనకర






స్థితిలో వున్నందున ఖడ్గమును ఒరలో పెట్టుకోవలెననే ఆలోచన వారికి కలుగ లేదు. అలాగే నగ్న ఖడ్గమును చేత పట్టుకొని వుండిరి. ఆ రోజులలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దారె అర్ఖమ్‌లో వుంటున్నందున ఖబ్బాబ్ రజి వారికి ఈ చిరునామా తెలిపిరి. కావున ఉమర్ రజి అక్కడికి చేరుకొని, తలుపును గట్టిగా కొట్టిరి. నగ్న ఖడ్గము పట్టుకొని వున్నట్లు హజ్రత్ ఉమర్‌రజి ను చూచి తలుపు తెరుచుటకు అనుచరులు కొంత సంకోచించారు. కాని తలుపు తెరవమని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. అక్కడే వున్న హజ్రత్ హంజ రజి కూడ ఇట్లనిరి. తలుపు తెరవండి. సదుద్దేశముతో వచ్చినచో సరే, దురుద్దేశముతో వచ్చినచో అతని ఖడ్గముతోనే అతని తల నరికి వేస్తాను. తలుపు తెరువబడెను. నగ్న ఖడ్గము పట్టుకొని ఉమర్ లోనికి ప్రవేశించారు. వారిని చూచి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు వచ్చి ఉమర్ భుజంను పట్టుకొని గట్టిగా కుదిపి ఇట్లనిరి. ఉమర్ ఏ ఉద్దేశముతో వచ్చావు? అల్లాహ్ ప్రమాణముగా! నువ్వు దైవ శిక్ష కొరకు పుట్టించబడలేదు. నువ్వు దైవ శిక్ష కొరకు జన్మించలేదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిరి. ఓ దైవ ప్రవక్త! నేను ఇస్లాం స్వీకరించుటకు వచ్చానని ఉమర్ విన్నవించుకొనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పదములు వినగానే ఆనందముతో అల్లాహు అక్బర్ అని గట్టిగా పలికిరి. వెంటనే అనుచరులు సైతం ఎంతో గట్టిగా అల్లాహు అక్బర్ అని నినదించనగా మక్కా పర్వతములు మారుమ్రోగినవి.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఎం.ఏ పుట 157-159)

హజ్రత్ ఖబ్బాబ్ రజి ఇట్లు ఉల్లేఖించారు. మేమొక సారి మా బాధలను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రస్తావించాము. అప్పుడు వారు కాబా క్రింది నీడలో తమ చద్దరుపై ఒరిగి కూర్చొని వుండిరి. మీరు మా సహాయము కొరకు అడగరా అని మేము వారి సేవలో విన్నపము చేసితిమి. ఈ దుర్భరమైన ఈ పరిస్థితులలో మీరు మా కొరకు దుఆ చేయరా! వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీ కంటే పూర్వము గడిచిన వారిలో ఒకరి కొరకు గోతిని త్రవ్వి అతనిని దానిలో పాతి పెట్టేవారు. అనంతరం ఒక రంప తెచ్చి దానిని అతని తలపై పెట్టి ఆ వ్యక్తిని రెండు ముక్కలుగా కోసి వేసేవారు. ఇలా చేసినను అతడు తన మతమును విడిచి పెట్టేవాడు కాదు. లోహపు దువ్వెనతో అతని మాంసమును ఎముకల నుండి తొలిచేవారు, లేదా పీకేసేవారు. అయినను అతడు తన మతమును తిరస్కరించే వాడు కాదు. అనంతరం వారిట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! అల్లాహ్ తప్పక ఈ పనిని పూర్తి చేయును. అనగా నా లక్ష్యమును తప్పక పూర్తి చేయును. ఏ ఉద్దేశముతో నేను వచ్చానో అది నెరవేరును. సౌలభ్యములు కూడ వచ్చును. ఇంకా ఇట్లనిరి. ఒకప్పుడు ఒక వ్యక్తి తన వాహనముపై సనా నుండి హజారె మౌత్ వరకు ప్రయాణము చేయును. సనా, హజారె మౌత్ యెమెన్ దేశములోని రెండు నగరములు. ఈ రెండిటి మధ్య 216 మైళ్ల దూరమున్నది. వారు (సల్లం) ఇట్లనిరి. అతడు ప్రయాణించును. కాని అతనికి అల్లాహ్ తఆలా భయము తప్ప మరెవరి భయముండదు. లేదా ఇట్లనిరి. తన మేకలపై తోడేలు దాడి చేయుననే భయము కాకుండా మరే భయము ఉండదు. కాని మీరు తొందర పడుతున్నారు. ఇదంతా జరిగి తీరును. మీరు సహనము పాటించండి. ఇది బుఖారి హదీసు.

(సహి బుఖారి కితాబుల్ మనాఖిబ్ బాబ్ అలామాతు న్నబవియ్యత్ ఫి ల్ ఇస్లామీ హదీస్ సంఖ్య 3612) ( ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 311, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

మరోచోట ఈ హదీసు ఇట్లు పొందు పర్చబడెను. హజ్రత్ ఖబ్బాబ్ రజి ఇట్లు తెలిపిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలోకి హాజరు కాగా వారు ఒక వృక్షమునకు ఆనుకొని పడుకొని వుండిరి. వారు తమ హస్తము తమ తల క్రింద పెట్టుకొని వుండిరి. నేను ఇట్లు వేడు కొంటిని. మమ్ములను మా ధర్మము నుండి దూరము చేయునని భయమున్న జాతికి విరుద్ధంగా మీరు మా కొరకు దుఆ చేయరా? వారు మూడు సార్లు తమ ముఖము వేరే వైపు త్రిప్పుకొనిరి. నేను వేడుకొన్నప్పుడల్లా వారు తమ ముఖము త్రిప్పుకొనేవారు. మూడవ సారి వారు లేచి కూర్చొని, ఇట్లనిరి. ఓ ప్రజలారా! అల్లాహ్‌తో భయపడండి. సహనం పాటించండి. అల్లాహ్ ప్రమాణముగా! మీ కంటే పూర్వము దేవుని ఎలాంటి విశ్వాసులు గడిచారనగా వారి తలపై రంపం పెట్టి వారిని రెండు ముక్కలుగా కోసి వేసేవారు. కాని వారు తమ ధర్మమును విడిచేవారు కాదు. అల్లాహ్‌కు భయపడండి. అల్లాహ్ మీ కొరకు మార్గములు తెరుచును. మీ పనిని పూర్తి చేయును.

(అల్ ముస్తద్రికుల్ అలా సహీహైయిన్ లిల్ హాకిమ్ సంపుటి 3, పుట 431-432, కితాబ్ మఅరుఫతు స్సహాబ, బాబ్ జికర్ మనాఖిబ్ ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ హదీస్ 5643)

హజ్రత్ ఖబ్బాబ్ రజి ఇట్లనిరి. నేను కమ్మరి పని చేసేవాడిని. ఆస్ బిన్ వాయిల్ నావద్ద అప్పు తీసుకొని వుండెను. దానిని అడగటానికి నేను అతని వద్దకు వెళ్లాను. అతడు నాతో ఇట్లనెను. నేను నీ అప్పు తిరిగి ఇవ్వనే ఇవ్వను, నువ్వు ముహమ్మద్ (సల్లం)ను తిరస్కరించనంత వరకు నేను నీ అప్పు తిరిగి ఇవ్వను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్‌ను విడిచినానని ప్రకటించనంత వరకు, ముహమ్మద్‌ను నిరాకరించనంత వరకు ఇవ్వను. హజ్రత్ ఖబ్బాబ్ రజి ఇట్లనిరి. నువ్వు చచ్చిపోయి మరల పుట్టినను నేను వారి సల్లల్లాహు అలైహి వసల్లం ని నిరాకరించనని నేను అతనితో చెప్పితిని. అతడిట్లనెను. అనగా అతడు కూడ తిరిగి ఇదే విధమైన సమాధాన మిచ్చెను. నేను నాకు సంతానము, ధనము కలిగినప్పుడు నేను నా ధనము, సంతానము వద్దకు వచ్చి నీ అప్పు తీరుస్తాను. ఇప్పుడు నేను ఇవ్వనని అతడు కూడ చెప్పెను. హజ్రత్ ఖబ్బాబ్ రజి ఇట్లనిరి. అతని గురించి ఈ సూక్తి అవతరించినది.

أَفَرَأَيْتَ الَّذِي كَفَرَ بِآيَاتِنَا وَقَالَ
لَأُوتَيَنَّ مَالًا وَوَلَدًا ۝ أَطَّلَعَ الْغَيْبَ أَمِ اتَّخَذَ عِندَ الرَّحْمَٰنِ
عَهْدًا ۝ كَلَّا ۚ سَنَكْتُبُ مَا يَقُولُ وَنَمُدُّ لَهُ
مِنَ الْعَذَابِ مَدًّا ۝ وَنَرِثُهُ مَا يَقُولُ وَيَأْتِينَا فَرْدًا ۝

(మర్యమ్: 78-81)

అనగా నీవు ఆ వ్యక్తి పరిస్థితి ఆలకించితివా? అతడు మా సంకేతములను నిరాక రించి ఇట్లనెను. "నాకు నిశ్చయముగా అధిక ధనము, కుమారులు ఇవ్వబడును". అతడు పరోక్ష (విషయమును) తెలిసికొనెనా? లేదా దయామయుడి (అల్లాహ్) నుండి ఏదేని వాగ్దానమును పొందెనా? ఇట్లు ఎన్నటికి కాదు. మేము అతని ఈ కథనమును సురక్షితము చేసి అతని శిక్షను పొడిగింతుము. అతడు గర్వ పడు (అంశమునకు) మేము వారుసులగదుము. అతడు మా వద్దకు ఒంటరిగానే వచ్చును.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 122 ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ ఖబ్బాబ్ రజి కమ్మరి పని చేసేవారు. ప్రత్యేకించి ఖడ్గములు తయారు చేసేవారు. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అమితముగా ప్రేమించేవారు. వారి వద్దకు వచ్చిపోయేవారు. ఆం హజ్రత్

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖబ్బాబ్ రజి వద్దకు వచ్చిపోయేవారనే విషయం తెలుసుకున్న వారి యజమానురాలు వేడి వేడి ఇనుప రాడుతో హజ్రత్ ఖబ్బాబ్ రజి తలపై వాతలు పెట్టేది. ఇనుప పని చేసేవారు. ఇనుమును భట్టిలో వేసి వేడి చేసేవారు. అలా వేడి చేయబడిన ఇనుప కడ్డితో తలపై వాతలు పెట్టేది. ఈ విషయమై హజ్రత్ ఖబ్బాబ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఫిర్యాదు చేయగా, ఓ అల్లాహ్ ! ఖబ్బాబ్‌కు సహకరించుము అని హుజూర్ (స) దుఆ చేసినారు. హుజూర్ (స) చేసిన దుఆల ఫలితముగా ఒక కథమునలో తెల్పినట్లుగా వారి యజమానురాలైన ఉమ్మే అన్మార్ తలకు ఏదో ఒక జబ్బు అంటుకుంది. ఫలితముగా ఆమే కుక్కల వలే మొరుగుతూ ఉండేది. అందుకు వైద్యంగా తన తలపై వాత పెట్టించుకొమ్మని ఆమేకు సలహాలు ఇచ్చేవారు. అనగా ఇనుప కడ్డితో తలపై వాతలు పెట్టించుకొమ్మని సలహాలు ఇచ్చేవారు. చివరికి హజ్రత్ ఖబ్బాబ్ రజి ఇనుప కడ్డితో ఆమే తలపై వాతలు పెట్టేవారు. మరో మార్గం లేకపోవడంతో వారు హజ్రత్ ఖబ్బాబ్ రజి తోనే తన తలపై ఇనుపకడ్డితో వాతలు పెట్టించుకునేది. (అల్ ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 2, పుట 148, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

అబూ లైల ఖంది గారిట్లు ఉల్లేఖించారు: హజ్రత్ ఖబ్బాబ్ రజి హజ్రత్ ఉమర్ వద్దకు వచ్చారు. హజ్రత్ ఉమర్ వారిని చూసి దగ్గరకు రమ్మని అహ్వానించారు. ఎందుకనగా ఈ సమావేశంలో నా దగ్గర కూర్చోవడానికి హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ తప్ప మరెవరు కూడ నీ కంటే అర్హులు కారు అని తెల్పిరి. అవిశ్వాసుల దౌర్జన్యం వలన తమ వీపుపై ఏర్పడినటు వంటి గుర్తులను హజ్రత్ ఖబ్బాబ్ రజి చూపించసాగారు. ఇది అత్తభ్ఖాతుల్ కుబ్రాకు చెందిన కథనము.

(అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 122, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

మరొక చోట వెన్నుముక భాగంలో ఉన్నటు వంటి గాయాన్ని చూపించినట్లు గల కథనము మనకు లభిస్తుంది. ఆ కథనము వివరాలు ఈ విధముగా గలవు. షఅబి ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ ఖబ్బాబ్ రజి హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి వద్దకు వచ్చారు. వారు హజ్రత్ ఖబ్బాబ్ రజిను తన సింహాసన భాగంలో కూర్చోబెట్టుకున్నారు. ఆపై ఇలా తెల్పినారు: ఈ సమావేశంలో కూర్చోను అర్హతను వీరికంటే ఎక్కువగా మరెవరు కూడ ఈ భూమండంలో కల్గిలేరు. ఒకరు తప్ప. ఓ అమీరుల్ మోమినీన్! ఆ ఒక్కరు ఎవరు? అని హజ్రత్ ఖబ్బాబ్ రజి ప్రశ్నించగా, హజ్రత్ బిలాల్ అని హజ్రత్ ఉమర్ రజి సమాధానమిచ్చాడు. అప్పుడు హజ్రత్ ఖబ్బాబ్ రజి హజ్రత్ ఉమర్‌తో ఇలా అన్నారు: ఓ అమీరుల్ మోమినీన్ ! వారు నాకన్న ఎక్కువ అర్హులు కారు. ఎందుకనగా బిలాల్ అన్యారాధుల చేతిలో బాధలు అనుభవిస్తున్న సమయంలో ఎవరో ఒకరు వారిని ఆ బాధల నుండి కాపాడేవారు. అల్లాహ్ తాలా బిలాల్‌ను వారి నుండి కాపాడేవాడు. కాని నన్ను కాపాడేవారు ఎవరు లేకుండెను. ఒకరోజు నన్ను ప్రజలు పట్టుకున్నారు. నా కోసం మంట పెట్టారు. ఆ మంటలో నన్ను విసిరివేశారు. హజ్రత్ ఖబ్బాబ్ రజి మరల ఇలా తెల్పిరి. ఒకరోజు నా పరిస్థితి చాలా ధీనముగా మారడంను చూశాను. ప్రజలు నన్ను పట్టుకున్నారు, మంట పెట్టారు. నన్ను అందులో వేశారు. మండుతున్న బొగ్గులలో ఒకరు నన్ను విసిరివేయగా మరొక వ్యక్తి తన కాలును నా చాతిపై పెట్టి నన్ను అధిమిపెట్టసాగెను. ప్రజలు నన్ను ఆ మంటలో విసిరి వేయగా ఒక వ్యక్తి నా చాతిపై తన కాలును పెట్టి నన్ను అధిమిపెట్టసాగెను. నా వెన్నుముకయే నన్ను ఆ మండుతున్న నిప్పురవ్వల నుండి కాపాడింది. నా వెన్నుముకయే ఆ నిప్పును చల్లార్చింది. ఆ తరువాత వారు తమ వీపుపై నుండి వస్త్రమును తీసి చూపగా, ఆ భాగమంతయు కుష్టిరోగి చర్మము వలే తెల్లగా ఉండెను. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 123, ఖబ్బాబ్ రజి బిన్ అల్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

అనగా మండుతున్న బొగ్గు మంటపై వారిని పడుకోబెట్టినప్పుడు ఆ బొగ్గులను చల్లార్చడానికి ఏమియు లేకుండెను. కాని వారి శరీరమే కాలిపోతూ వారి కొవ్వు కరిగిపోవడం వలన ఆ బొగ్గులు చల్లారిపోయాయి.

ఈ విషయాన్నే తెల్పునట్టి మరొక కథనము ఈ విధముగా గలదు. షఅబి ఇలా ఉల్లేఖించెను: అన్యారాధులు పెట్టిన ఇబ్బందులను గూర్చి హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి హజ్రత్ ఖబ్బాబ్ రజిను అడిగి తెలుసుకోగా, వారు ఇలా సమాధానమిచ్చారు. ఓ అమీరుల్ మోమినీన్! నా వీపు భాగాన్ని చూడండి. హజ్రత్ ఉమర్ రజి ఆ వీపు భాగాన్ని చూసి నేను ఇలాంటి వీపును ఎక్కడ చూడలేదని తెల్పిరి. హజ్రత్ ఖబ్బాబ్ రజి ఇలా తెల్పినారు: మంటలు పెట్టేవారు. ఆ మంటలలోనే నన్ను లాకెళ్ళేవారు. ఆ మంటలను చల్లార్చడానికి నా వెన్నుముకలోని క్రొవ్వు తప్పమరేమి ఉండేది కాదు.

(ఉసదుల్ ఘాభా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 2, పుట 148, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ రజి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు గారు హజ్రత్ ఖబ్బాబ్ రజి గారిని గూర్చి తెల్పిన వివరణలు ఈ విధముగా గలవు. వారిట్లు తెల్పినారు: రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిన తరువాత అందరి కన్న ఎక్కువగా బాధలు అనుభవించినది బానిసలే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ క్రమంలోనే హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అర్త్ రజి అను ఒక బానిస ఉండేవారు. వారు కమ్మరి పని చేసేవారు. వారు చాలా ప్రారంభ కాలంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించారు. ప్రజలు వారిని చాలా ఇబ్బందులకు గురి చేసేవారు. చివరికి వారి భట్టిలోని బొగ్గులను బయట పర్చి వాటి మీదనే వీరిని పడుకో బెట్టేవారు. ఆపై వారు కదలకుండా ఉండుటకు వారి చాతిపై బండరాయి పెట్టేవారు. వారికి ఇవ్వవలసిన కూలి డబ్బులు వారికి ఇచ్చేవారు కాదు. అలా వారు ఆర్థిక మరియు ప్రాణ నష్టాన్ని ఎదుర్కొన్నప్పటికి కూడ ఏనాడు కూడ ఒక్క క్షణం కోసం తడబడలేదు. తన విశ్వాసంపై పటిష్టంగానే నిలబడి యున్నారు. వారి వీపుపై ఉన్నటువంటి గుర్తులు వారి చివరి క్షణాల వరకు ఉన్నాయి. ఈ క్రమంలోనే హజ్రత్ ఉమర్ గారి ఖిలాఫత్ కాలంలో హజ్రత్ ఖబ్బాబ్ రజి గతంలో తాను అనుభవించిన బాధలను గూర్చి తెలియ జేయడం జరిగింది. అప్పుడు వారిని తమ వీపును చూపించమని కోరగా, వారు తమ వీపుపై ఉన్నటు వంటి వస్త్రాన్ని తొలిగించారు. వారి వీపు మొత్తం కుష్టిరోగికి ఉన్నట్లుగా తెల్లని గుర్తులు గలవు. (దునియా క ముహసిన్ (స), అన్వారుల్ ఉలూమ్ సంపుటి 10, పుట 273)

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు ఒకచోట ఇలా తెల్పినారు. ఒకసారి ప్రారంభములో ఇస్లాంను స్వీకరించినటు వంటి ఖబ్బాబ్ రజి అనబడే బానిస వీపు వస్త్రం లేకుండ ఉండగా వారి మిత్రులు వారి వీపును చూశారు. వారి వీపుపై ఉన్నటు వంటి చర్మము మానవుల చర్మము వలే లేకుండెను. జంతువుల చర్మము వలె ఉండెను. వారు


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యానీ, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.


**ఇమామ్ వాఖ్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

భయపడి పోయారు. ఆపై మీకు ఇదేమి జబ్బు అని వారిని అడిగి తెలుసుకున్నారు. అందుకు వారు నవ్వసాగారు. అనగా హజ్రత్ ఖబ్బాబ్ రజి నవ్వసాగారు. ఆపై ఇలా సమాధానమిచ్చారు. ఇది జబ్బుకాదు. ఇది ఆనాటి ఒక జ్ఞాపకం. ఇస్లాంను స్వీకరించిన బానిసలను అరబ్‌కు చెందిన ప్రజలు మక్కా వీధులలో కఠినమైన, మొనతేలిన రాళ్ళపై నుండి లాగుకెళ్ళేవారు. నిర్వీర్యామముగా మాపై దౌర్జ్యనం చేసేవారు. ఆ దౌర్జ్యనాల ఫలితముగానే నా వీపుపై గల చర్మము ఈ విధముగా మారింది. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 20, పుట 193)

ఆ ప్రారంభ ముసల్మానులు, పేదలు, అధికులు బానిసలు. వారు ఇస్లాంను స్వీకరించడం వలన ఎలాంటి బాధలను అనుభవించారనే విషయాలను హజ్రత్ ఖబ్బాబ్ రజి గారి ప్రస్తానంలో మనం ఇప్పుడే విన్నాము. కొన్ని సార్లు వారిని మంటలలో నుండి లాకెళ్ళేవారు, మరి కొన్ని సందర్భాలలో రాళ్ళపై నుండి లాకెళ్ళేవారు. వారు ఈ బాధలన్నింటిని భరించారు. తరువాత కాలంలో ఇస్లాం ఆధిక్యత సాధించినప్పుడు అల్లాహ్ తాలా వారిని ఏ విధముగా అనుగ్రహించాడు. ప్రాపంచిక పరంగా కూడ వారికి ఎలాంటి స్థాయి లభించేది? అనే విషయాలను తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారు ఒక సందర్భములో ఈ విధముగా తెలియజేశారు.

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు తమ ఖిలాఫత్ కాలంలో ఒకసారి మక్కా పర్యటనకు వెళ్ళారు. నగరానికి చెందిన గొప్ప గొప్ప నాయకులు మరియు ప్రఖ్యాత వంశస్థులు హజ్రత్ ఉమర్ రజి ను కలవడానికి వచ్చారు. పైగా వారు హజ్రత్ ఉమర్‌కు మన కుంటుంబాలను గూర్చి బాగుగా తెలుసు, ఇప్పుడు వారు చక్రవర్తులు కావున మన వంశీయులను చాలా బాగా గౌరవించును, అలా మనం పోగొట్టుకున్న గౌరవాన్ని తిరిగి సంపాధించు కోవచ్చును అని భావించి, వారు ఉమర్ రజి ను కలవడానికి వచ్చారు. వచ్చి మాట్లాడడం ప్రారంభించారు. వారు మాట్లాడడం ప్రారంభించిన కొద్దిసేపటికే హజ్రత్ ఉమర్ సమావేశంలోకి హజ్రత్ బిలాల్ రజి వచ్చారు. బిలాల్ వచ్చిన కొద్ది సేపటికే హజ్రత్ ఖబ్బాబ్ రజి వచ్చారు. అలా ఒకరి తరువాత మరొకరు ప్రారంభములో ఇస్లాంను స్వీకరించిన వారందరు రావడం ప్రారంభించారు. అనగా ప్రారంభకాలంలో ఇస్లాంను బానిసలే అధికముగా స్వీకరించారు, కావున వారు కూడ ఉమర్ రజిను కలవడానికి ఒకరి తరువాత ఒకరు రావడం ప్రారంభించారు. వీరందరు గతంలో ఈ నాయకుల లేదా వారి తండ్రుల వద్ద బానిసలుగా పని చేసేవారు. వీరు ఉమర్ రజి సమావేశంలో కూర్చోని ఉన్నటు వంటి నవయువ నాయకుల మరియు కొందరు పూర్వపు నాయకులకు చెందిన బానిసలుగా ఉండేవారు. వారందరు ఒకరి తరువాత ఒకరు రావడం జరిగింది. వారు బానిసలుగా ఉన్న సమయంలో ఈ నాయకులు వారి శక్తి మేరకు పూర్తి స్థాయిలో దౌర్జన్యం చేసేవారు. హజ్రత్ ఉమర్ మాత్రం ప్రతి బానిస వచ్చినప్పుడు ఎంతో గౌరవముగా వారిని ఆహ్వానించేవారు. ప్రారంభకాలం నాటి ఈ బానిసలు అనగా హజ్రత్ బిలాల్ రజి లేదా హజ్రత్ ఖబ్బాబ్ రజి లేదా ఇతరులెవరైన హజ్రత్ ఉమర్ ను కలవాడానికి సమావేశానికి వచ్చినను హజ్రత్ ఉమర్ వారికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ వారిని ఎంతో గౌరవముగా ఆహ్వానించేవారు. మరల వారిట్లు వ్రాసిరి: ఆ బానిసలు వచ్చిన ప్రతిసారి హజ్రత్ ఉమర్ రజి వారిని సాధరముగా ఆహ్వానిస్తూ, నాయకుల కుమారులను కొంచం వెనుకకు జరుగండి అని అనేవారు. ఈ నాయకులు సమావేశాలలో ముందు వరసలో కూర్చొనేవారు. కావున ఈ ప్రారంభ ముస్లిములు వచ్చిన ప్రతిసారి ఆ నాయకులను కొంచం జరగమని తెలుపేవారు. ఆపై వచ్చినవారిని ముందు వరసలో కూర్చోబెట్టేవారు. అలా హజ్రత్ ఉమర్‌ను కలవడం కొరకు వచ్చినటు వంటి ఆ నాయకులు వెనుకకు జరుగుతూ జరుగుతూ తలుపుల వద్దకు చేరుకున్నారు. ఆ కాలంలో పెద్ద పెద్ద ప్రాంగణాలు ఉండేవి కావు. ఒక చిన్న పాటి గది ఉండేది కావచ్చును. అందరు ఆ గదిలో పట్టేవారు కాకపోవచ్చును. అందుకే ఆ నవయువ నాయకులు వెనుకకు జరుగుతూ జరుగుతూ చివరికి చెప్పుల వరకు చేరుకున్నారు. మక్కా నాయకులు చెప్పుల స్థానం వరకు చేరుకోగానే, వారికి ఒక్కక్క బానిస రావడం, వారిని ముందు వరసలో కూర్చోబెట్టుటకు మక్కా నాయకులను వెనుకకు జరగమని ఆదేశించడం, వారు వెనుకకు జరుగుతూ జరుగుతూ చివరికి చెప్పుల వద్దకు చేరుకోవడం వంటి దృశ్యాన్ని గుర్తుచేసుకొని గాయపడిన గుండెతో ఒక్కసారిగా చెమ్మగిల్లారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు మరల ఇలా వ్రాసారు: దేవుడు కూడ ఒక పరీక్ష పెట్టినట్లుగా గతంలో అవిశ్వాసుల వద్ద బానిసలుగా ఉండి ఇస్లాంను స్వీకరించినటువంటి వారందరిని ఒకరి తరువాత ఒకరిని ఆ సమావేశానికి వచ్చునట్లు చేయడం జరిగింది. ఒకవేళ ఆ నాయకులందరు ఒకేసారి మొత్తం వెనుకకు జరిగినచో వారికి బహుశా ఇలాంటి ఆలోచన వచ్చేది ఉండేది కాదు. కాని వారు పదే పదే వెనుకకు జరుగవలసి వచ్చింది కావున వారు ఈ బాధను తట్టుకోలేక చివరికి బయటికి వచ్చేశారు. బయటికి వచ్చిన తరువాత వారు ఒకరు మరొకరితో ఫిర్యాదు చేసుకోసాగారు. నేడు మనకు ఎంతటి అవమానం జరిగిందో చూడండి. ఒక్కొక్క బానిస వచ్చిన ప్రతిసారి మనలను వెనుకకు జరుపడం జరిగింది. అలా చివరికి మనం చెప్పుల చోటుకు చేరుకున్నాము. అంతలో వారిలో ఉన్నటు వంటి మరొక యువనాయకుడు వారితో ఇలా అనెను. ఇది ఎవరి తప్పిదము?. ఉమర్ తప్పిదమా? లేకా మన తాతాలు తండ్రుల తప్పిదమా?. ఒకవేళ మీరు ఆలోచించినచో ఇందులో ఉమర్ తప్పిదమేమి లేదనే విషయం మనకు అర్థం అవుతుంది. ఇది కేవలం మన తండ్రులు, తాతాలు చేసిన తప్పిదము మాత్రమే. వారి తప్పిదము వలనే నేడు మనకు ఈ అవమానం జరిగింది. ఎందుకనగా అల్లాహ్ తాలా తన ప్రవక్తను అవతరింప జేసినప్పుడు మన తండ్రులు, తాతాలు వ్యతిరేకించారు. కాని ఈ బానిసలే వారిని స్వీకరించారు. అన్ని రకాల బాధలను ఎంతో సంతోషముతో అనుభవించారు. అందువలనే నేడు మనం ఈ సమావేశంలో అవమానించ బడ్డాము. ఇందులో ఉమర్ రజి తప్పిదము ఏమియు లేదు. కేవలం మన తప్పిదము మాత్రమే గలదు. అతని ఈ అభిప్రాయాన్ని విన్నతరువాత మరొక యువనాయకుడు ఈ విధముగా అనెను. సరే ఈ తప్పిదము మన పూర్వికులదే అనే విషయాన్ని మనం ఒప్పుకున్నాము. కాని ఈ మచ్చను తుడిచివేయుటకు మనకు ఏదైన అవకాశము ఉన్నదా? లేదా?. అప్పుడు అందరు పరస్పరం చర్చించుకోసాగిరి. ఆ తరువాత మనకు ఈ విషయంలో ఏమి చేయాలో అర్థం కావడం లేదు , కావున మనం వెళ్ళి హజ్రత్ ఉమర్ గారినే ఈ సమస్యకు పరిష్కారమును అడిగెదము పదండి అని నిర్ణయించుకొనిరి. అలా వారు హజ్రత్ ఉమర్ రజి వద్దకు చేరుకొని ఈ రోజు జరిగిన వృత్తాంతము మీకు కూడ బాగుగా తెలుసును, మాకు కూడ బాగుగా తెలుసును. అందుకు హజ్రత్ ఉమర్ నన్ను

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**దుఆ అశించువారు:** ***Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)***

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

**దుఆ అశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

క్షమించండి. నేను తప్పని పరిస్థితులలో అలా చేయవలసి వచ్చింది. ఎందుకనగా వీరు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమావేశాలలో చాలా గౌరవనీయులుగా గుర్తించబడేవారు. వీరు ఒకవేళ మీ బానిసలే కావచ్చును. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సన్నిధిలో వీరు చాలా గౌరవనీయులు. కావున వారిని గౌరవించడం కూడ నా విధి. అందుకు వారు ఇది మా పూర్వీకుల తప్పిదమే అనే విషయం మాకు తెలుసును. కాని ఈ కళంకమును దూరం చేసుకోనుటకు ఏదైన మార్గము ఉన్నదా? లేదా? అని అడిగిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు మరల ఇలా తెల్పినారు: మనం వారి గౌరవ మర్యాదలను అంచన వేయలేము. వారు మక్కాకు చెందిన ప్రముఖ వంశస్థులు. వారికి మక్కాలో ఎలాంటి గౌరవం ఉండేదో నేటి కాలంలో వారి స్థాయిని ఏ మాత్రం అంచన వేయలేము. కాని హజ్రత్ ఉమర్ వారి వంశాలను గూర్చి బాగుగా ఎరుగును. ఎందుకనగా వారు కూడ మక్కాలోనే జన్మించారు. అనగా హజ్రత్ ఉమర్ రజి మక్కాలోనే జన్మించారు. మక్కాలోనే పెరిగి పెద్దవారైనారు. అందుకోసమే ఆ నవయువకుల తండ్రులు, తాతాలు ఎలాంటి గౌరవ మర్యాదలను కల్గి ఉండేవారో హజ్రత్ ఉమర్‌కు బాగా తెలుసును. వారి ముందు ఎవరు కూడ తల ఎత్తుటకు సహసించేవారు కాదు. వారికి ఉన్నటు వంటి గొప్ప వైభవం, ప్రతిష్టలను గూర్చి కూడ హజ్రత్ ఉమర్‌కు తెలుసు. ఆ నవయువకులు ఏదేని మార్గం ఉన్నదా? అని అడిగినప్పుడు హజ్రత్ ఉమర్ కళ్ళముందు ఒక్కొక్క దృశ్యం కదలాడ సాగెను. ఫలితముగా వారికి దు:ఖము కల్గింది. ఆ సమయంలో వారికి కల్గిన దు:ఖము వలన వారు ఏమి మాట్లాడలేక పోయారు. కేవలం చేయి ఎత్తి ఉత్తరం వైపునకు సైగ చేశారు. దాని అర్థమేమనగా, ఉత్తర దిశలో అనగా సిరియాలో ముస్లిం సైన్యాలు యుద్ధం చేస్తున్నాయి. ఒకవేళ మీరు ఆ యుద్ధాలలో పాల్గొన్నచో బహుశా ఆ కళంకము దూరమైపోవచ్చును. ఫలితముగా వారు అక్కడి నుండి లేచి వెళ్ళిపోయి, ఆ యుద్ధాలలో పాల్గొనుటకు ప్రయాణ మైయ్యారు. వారందరు ఉన్నత కుటుంబీకులు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు మరల ఇలా వ్రాసారు. చరిత్ర మనకు తెల్పునదేమనగా, వారిలో ఏ ఒక్కరు కూడ ప్రాణాలతో తిరిగి రాలేదు. అందరు ఆ యుద్ధాలలోనే వీర మరణం పొందినారు. అలా వారు తమ వంశంపై పడిన మచ్చను తుడిచి వేసుకున్నారు.

(తఫ్సీరే కబీర్, సంపుటి 8, పుట 65-67).

ఏది ఏమైనప్పటికి త్యాగాలుచేయవలసి ఉంటుంది. ప్రారంభకాలంలో త్యాగాలు చేసిన వారికి గౌరవం దక్కినది. తరువాత వచ్చిన వారికి వారిపై పడిన కళంకమును తూడ్చుకోవలసి ఉంటుంది. వాటిని కూడ త్యాగాలతోనే తూడ్చుకోవలసి ఉంటుంది.

హజ్రత్ ఖబ్బాబ్ రజి మరియు హజ్రత్ మిఖ్దాద్ బిన్ అమ్రూ రజి మదీనాకు ప్రస్థానం చేసిన సమయంలో వీరు ఇరువురు హజ్రత్ ఉమ్మేకుల్సూమ్ బిన్ అల్ హదమ్ గారి ఇంట్లో బస చేశారు. హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ గారి మరణం వరకు వీరు వారి ఇంట్లోనే బస చేశారు. హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ గారి మరణం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధంనకు బయలు దేరుటకు కొన్ని రోజుల ముందు జరిగింది. ఆ తరువాత వారు హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి గారి ఇంట్లో బస చేశారు. అలా వారు హిజ్రి 5వ సం॥ బనూ ఖురైజా తెగపై విజయం సాధించేంత వరకు అక్కడే ఉన్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 123, ఖబ్బాబ్ బిన్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) ( అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 2, పుట 57 ఘజ్వా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖురైజ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖబ్బాబ్ రజి మరియు హజ్రత్ ఖర్రాష్ బిన్ సమా గారి స్వతంత్ర బానిస హజ్రత్ తైమీమ్ రజి గారి మధ్య సోదర బాంధవ్యమును ఏర్పర్చినారు. మరొక కథనము ప్రకారము హుజూర్ (స) హజ్రత్ ఖబ్బాబ్ రజి గారికి మరియు హజ్రత్ జబర్ బిన్ అతీఖ్ రజిల మధ్య సోదర బాంధవ్యమును ఏర్పర్చినారు. అల్లామా ఇబ్నే అబ్దుల్ బర్ దృష్టిలో మొదటి కథనమే సరైనది.

(అల్ ఇస్తియాబ్ ఫి మఅరుతు స్సహాబ సంపుటి 2, పుట 21, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ దారుల్ జీల్ బెహ్‌రూత్ )

హజ్రత్ ఖబ్బాబ్ రజి బదర్ మరియు ఉహద్ మరియు ఖందఖ్ లతో పాటు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి అన్ని యుద్ధాలలో పాల్గొన్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 123, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

అబూ ఖాలిద్ ఇలా తెల్పినాడు: ఒకరోజు మేము మస్జిద్‌లో కూర్చొని ఉన్నాము. హజ్రత్ ఖబ్బాబ్ వచ్చి, మౌనంగా కూర్చున్నారు. వారిని చూసి ప్రజలు మీ మిత్రులు మీ వద్ద ప్రోగు అవుచున్నారు. వారికి కొన్ని మంచి మాటలు చెప్పండి లేదా కొన్ని ఆదేశాలు ఇవ్వండి అని కోరినారు. అందుకు హజ్రత్ ఖబ్బాబ్ వారికి నేను ఏ విషయాన్ని ఆదేశించను?, బహుశా నేను ఆచరించని ఏదేని విషయంలోనైన ఆదేశించవచ్చును కదా? అని తెలియజేశారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుతఫతు స్సహాబ, సంపుటి 2, పుట 149, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

వారికి దేవుని పట్ల ఉన్నటు వంటి భక్తి, నిష్టాపరతల ప్రామాణికము ఇది.

అబ్దుల్లాహ్ బిన్ ఖబ్బాబ్ తన తండ్రి ద్వారా ఈ విధముగా తెల్పినారు: రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి నమాజ్ చదువించినారు. చాలా సేపు నమాజ్ చదువించారు. అందుకు ప్రజలు ఓ రసూలుల్లాహ్ ! మీరు ఈ రోజు చదువించినట్టుగా ఇంత పెద్ద నమాజ్‌ను ఎన్నడు చదువించలేదు కదా! అని అడిగిరి. అప్పుడు హుజూర్ (స) అవును. నేను అభిమానంతో, భయంతో చదువించిన నమాజ్ ఇది. ఈ నమాజ్‌లో నేను అల్లాహ్ తాలాతో మూడు విషయాలను యాచించాను. అల్లాహ్ తాలా నాకు రెండింటిని అనుగ్రహించాడు. మూడవది అల్లాహ్ తాలా నిరాకరించాడు. నేను మొదట అల్లాహ్ తాలాతో నా సమాజాన్ని కరువు కాటకాలతో నాశనం చేయకుము అని వేడుకోగా, అందుకు అల్లాహ్ తాలా


### హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు “నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను” అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

“అల్లాహ్ ప్రమాణము”

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసిక్త గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

సరే అని సమాధానమిచ్చెను. మరల నేను అల్లాహ్ తాలాతో నా సమాజీకులపై వారి శత్రువులకు ఆధిపత్యమును కల్పించకుము అని వేడుకున్నాను. అందుకు అల్లాహ్ తాలా సరే అని సమాధానమిచ్చాడు. ఒక సమాజంగా నేడు కూడ ముస్లిం సమాజం స్థిరముగానే ఉన్నది. ఒకవేళ ఎవరైన ఆధిపత్యం ఏర్పర్చుకున్నచో అందుకు కారణం ఈ ముస్లిం ప్రభుత్వాలే ఇతరులకు అవకాశాన్ని కల్పిస్తున్నాయి. అంతేగాని అల్లాహ్ తాలా దయ వలన నేడు కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే సమాజంగా ఉంది. ఆ తరువాత నేను అల్లాహ్ తాలాతో నా సమాజీకులు పరస్పరం పోరాడు కోకూడదని వేడుకున్నాను. అందుకు అల్లాహ్ తాలా సమాధానం ఇవ్వలేదు అని సమాధానమిచ్చారు.

(సునన్ అత్తిర్మిజి అబ్వాబుల్ ఫితన్, బాబ్ మా జాఅ ఫి సవాలు అన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం సలాసఫి ఉమ్మతి హదీస్ 2175)

దాని ఫలితముగా నేడు అనేక వర్గాలుగా విడిపోయి, పరస్పరం అవిశ్వాస ఫత్వాలు జారి చేసుకుంటున్నాయి. నేటికి కొనసాగుతున్నాయి.

తారీఖ్ ఇలా ఉల్లేఖించాడు: రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం గారి అనుచరుల ఒక బృందం హజ్రత్ ఖబ్బాబ్ రజిను పరామర్శించుటకు వెళ్ళింది. వారు హజ్రత్ ఖబ్బాబ్‌తో ఇలా అన్నారు: ఓ అబూ అబ్దుల్లాహ్! నీవు సంతోషించుము. నీవు నీ సోదరుల వద్దకు స్వర్గంలో ఉన్నత స్థాయికి చేరుకుంటావు. అందుకు హజ్రత్ ఖబ్బాబ్ మీరు నా వద్ద నాకంటే ముందు గతించిన సోదరులను గూర్చి మాట్లాడుచున్నారా? అని అడిగిరి. వారు వారి ఎలాంటి ప్రతిఫలములను పొందకుండానే ఈ ప్రపంచము నుండి వెళ్ళిపోయారు. కాని వారి తరువాత కూడ మేము ఇక్కడ చాలా కాలం జీవించే యున్నాము. బహుశా మేము గతంలో చేసిన పుణ్యకార్యములకు ఇవే ప్రతిఫలాలు కావచ్చును అని చివరికి వేటిని గూర్చి మేము భయపడేవారమో వాటిని మేము ఈ ప్రపంచములోనే పొందాము కూడ. మాకు లభించిన ఈ ప్రాపంచికత వలన మాకు ఇక్కడే ప్రతిఫలము లభించిందనే భయం మాలో కల్గింది.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 2, పుట 149, ఖబ్బాబ్ బిన్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హారిస బిన్ ముజర్రిబ్ రజి ఇలా ఉల్లేఖించారు: నేను హజ్రత్ ఖబ్బాబ్ రజి ను పరామర్శించుటకు వచ్చాను. వైద్య రీత్య స్వస్థత చేకూర్చుటకై వారికి ఏడు చోట్ల వాతలు పెట్టడం జరిగింది. వారు ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. మరణంను ఎవరు కోరకూడదని ఒకవేళ నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా వినకుండినచో నేను తప్పకుండా మరణం కోసం దుఆ చేసేవాడిని. అనగా వారు అంతగా బాధను అనుభవించసాగిరి. వారి కోసం ఖబాతి అనబడే శవవస్త్రమును తీసుకరావడం జరిగింది. లేదా ఈజిప్ట్‌లో తయారు చేయబడిన సన్నని వస్త్రమును తీసుకరావడం జరిగింది. దానిని చూసి వారు ఏడ్వసాగిరి. మరల వారిట్లు తెల్పిరి: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిన్నాన హజ్రత్ హంజాను కేవలం ఒకే దుప్పటితో సమాధి చేయడం జరిగింది. దానిని కాళ్ళపైకి లాగినచో తల బయటికి కనిపించేది. తలపై కప్పినచో కాళ్ళు బయటికి కనిపించేవి. చివరికి వారిపై అజ్‌ఖర్ అనబడే గడ్డిని వేసి సమాధి చేయడం జరిగింది. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ఒక స్థితిలో ఈ విధముగా ఉన్నాను. నా వద్ద ఒక్క దీనార్ ఉండేది కాదు, ఒక్క దిర్‌హమ్ ఉండేది కాదు. అనగా నా వద్ద ఏమియును లేకుండెను. ఒక్క దీనార్ ఉండేది కాదు, ఒక్క దిర్‌హమ్ ఉ ండేది కాదు. అది ఎలాంటి పరిస్థితితో చూడండి. మరల వారిట్లు తెల్పిరి: కాని ఇప్పుడు నా ఇంట్లో ఒక మూలకు ఒక ఇనుప పెట్టే గలదు. దానిలో ఇప్పుడు పూర్తిగా 40వేల దిర్‌హమ్‌లు గలవు. మాకు ఈ ప్రపంచములోనే మా పుణ్యకార్యాలకు ప్రతిఫలములు లభించాయా అనే భయం నాలో కల్గుతుంది.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 123, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ ఖబ్బాబ్ రజి మరల ఇలా తెల్పిరి: మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ప్రస్థానం చేశాము. మేము కేవలం అల్లాహ్ తాలా ప్రీతినే ఆశించేవారము. మా ప్రతిఫలముల బాధ్యత అల్లాహ్‌కే అప్పగించాము. మాలో కొందరు మృతి చెందారు. వారు తమ ప్రతిఫలములలో ఏ మాత్రం రుచి చూడలేదు. వారిలో హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ కూడ ఉన్నారు. మాలో కొందరికి వారి ప్రతిఫలాలు అందుబాటులోకి వచ్చాయి. వారు వాటిని ఆరగించసాగారు. హజ్రత్ ముస్అబ్ ఉహద్ యుద్ధంలో మృతి చెందినారు. ఆ సమయంలో మాకు కేవలం ఒకే ఒక దుప్పటి లభించినది. దాని ద్వారనే మేము వారిని సమాధి చేశాము. మేము వారి తలను కప్పివేయగా, వారి కాళ్ళు కనిపించేవి, వారి కాళ్ళను కప్పివేయగా వారి తల కనిపించేది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం మేరకు మేము దుప్పటితో వారి తలను కప్పివేశాము. వారి కాళ్ళపై అజ్‌ఖర్ గడ్డి వేసి వారిని సమాధి చేశాము.

(సహి బుఖారి కితాబుల్ జనాయిజ్, బాబ్ ఇజా లం యజిద్ కఫనా అల్ ఇమా యూరి రఅస హదీస్ 1273)

జైద్ బిన్ వహాబ్ ఇలా ఉల్లేఖించారు:మేము హజ్రత్ అలీతో కలసి వస్తున్నాము. అప్పుడు వారు సిఫ్ఫైన్ యుద్ధం తరువాత తిరిగి వస్తున్నారు. మేమందరము కూఫా నగరానికి చేరుకొని చూసినచో మాకు కుడివైపు 7 సమాధులు కనిపించాయి. హజ్రత్ అలీ రజియల్లాహ్ అన్హు ఈ సమాధులు ఎవరివి అని ప్రశ్నించిరి. అందుకు ప్రజలు ఓ అమీరుల్ మోమినీన్ ! మీరు సిఫ్ఫైన్ యుద్ధానికి వెళ్ళిన తరువాత హజ్రత్ ఖబ్బాబ్ మృతి చెందారు. వారు మృతి చెందుటకు ముందే తనను కూఫా నగరానికి బయట సమాధి చేయాలని వీలునామ వ్రాసారు. అక్కడి ప్రజల సాంప్రదాయమేమనగా, వారి బంధువులు ఎవరైన చనిపోయినచో వారిని వారి ఇంటి ముందుగాని, లేదా వారి వసారాలో గాని సమాధి చేసుకునేవారు. కాని హజ్రత్ ఖబ్బాబ్ తనను నగర సరిహద్దులో సమాధి చేయాలని వీలునామ వ్రాసినందున మిగిలిన వారు కూడ నగర సరిహద్దులో సమాధి చేయడం ప్రారంభించారు. హజ్రత్ అలీ ఇట్లనిరి: అల్లాహ్ ఖబ్బాబ్‌ను కరుణించుగాకా!. వారు తమ ఇష్టానుసారంగా ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత వారు విధేయతను ప్రదర్శిస్తూ ప్రస్థానం చేశారు. ఒక యోధుడిగా జీవితాన్ని జీవించారు. శారీరకంగా వారు బాధించబడ్డారు. సత్కార్యములు చేసిన వారి ప్రతిఫలములను అల్లాహ్ తాలా ఎన్నడు వృధా చేయడు. అనగా శారీరకమైన బాధనలు, అనేక జబ్బులను వారు చాలా కాలం అనుభవించారు. మరల హజ్రత్ అలీ ఇట్లనిరి: సత్కార్యములు చేసిన వారి ప్రతిఫలములను అల్లాహ్ ఎన్నడు వృధా చేయడు. హజ్రత్ అలీ ఆ సమాధుల వద్దకు వెళ్ళి ఇలా దుఆ చేశారు: ముసల్మానులలో, విశ్వాసులలో ఇక్కడ ఉన్నటు వంటి మీకు శుభములు కల్గుగాకా!, మీరు ముందుగా వెళ్ళి మా కోసం సులువు మార్గాన్ని సిద్ధం చేయువారు. మేము మీ వెనుకాలే వచ్చి అతి త్వరలో మీమ్ములను కలుసుకొందుము. ఓ అల్లాహ్ ! మమ్ములను వీరిని మన్నించుము. నీ క్షమాగుణంతో మమ్ములను వీరిని క్షమించుము. పరలోకమును గుర్తు చేసుకొని తమ లెక్కలను సరి చేసుకున్నవారికి శు భము కల్గుగాకా!, వారి అవసరాలను పూర్తి చేయు వాటిపైనే వారు సంతృప్తి చెందుగాకా!, వైభవోపేతుడైన, గౌరవనీయుడైన అల్లాహ్‌కు సంతృప్తి కల్గించుగాకా!.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 149, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)హజ్రత్ అలీ ఇలా అక్కడ దుఆ చేశారు.

హజ్రత్ ఖబ్బాబ్ హిజ్రి 37వ సంవత్సరములో 73 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 124, ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

(2వ పేజి తరువాత చదవగలరు)

వినమ్రతతో దైవ ప్రేమను పొందుటకు దైవదాసులకు సేవలందించెను. నిస్వార్థముగా అల్లాహ్, అతని దాసులతో సంధి కుదుర్చుకొనెను. నమాజులు చదివెను. అల్లాహ్ కొరకు మాత్రమే చదివెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఇదే ఇస్లామీయ బోధనానుసారము మనకిట్లు ఉపదేశి చ్చారు. ప్రార్థనలు కూడ స్వార్థముల కొరకు కాక, ఇతరులకు చూపించుటకు కాక అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకే చేయవలెను. ఉపవాసములు కూడ ఇతరులకు చూపించుటకు కాక అల్లాహ్ తఆలా కొరకు వుండవలెను. అల్లాహ్ తఆలా కొరకు పెట్టిన ఉపవాసములకు ప్రతిఫలము కూడ అల్లాహ్ తఆలాయే అగును. ప్రతి ఉ పవాసమునకు ప్రతిఫలము కాడు. దర్శన నిమిత్తం పెట్టిన ఉపవాసములకు అతడు ప్రతిఫలము కాడు. ప్రజలను తను గొప్పగా ఉపవాసి అని చెప్పాలనే కోరిక వున్నచో ఆ ఉపవాసములు ప్రజల కొరకైనవి. అల్లాహ్ తఆలా కొరకు మాత్రమే దైవ స్మరణ చేయవలెను. ఇతని పెదవులు ఎల్లప్పుడు దైవ స్మరణలో కదులుతుంటాయని చెప్పుటకు కాకూడదు. ప్రజలను కించపరచుటకు లేదా మంచి పేరు రావాలని కాకుండా అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు దాన ధర్మములు చేయవలెను. హాజి అను బిరుదు పొందుటకు లేదా విహారము కొరకు కాక అల్లాహ్ తఆలా ప్రసన్నత కొరకు హజ్ చేయవలెను. చాలా ప్రచారము చేస్తాడు, మంచి ప్రచారకుడని అనిపించుకొనుటకు కాక, ఇందుకు కూడ ప్రశంసలను ఆశించడం కాక ప్రజలు నన్ను మంచోడని చెప్పినను చెడ్డోడని చెప్పినా అల్లాహ్ తఆలా ఆదేశము మేరకు నేను అల్లాహ్ తఆలా సందేశమును అందిస్తుంటానని ప్రచారము చేయవలెను.

ఇటువంటి వారు అల్లాహ్ తఆలాను పొందెను. తప్పిపోయిన తన దాసున్ని కూడ అల్లాహ్ తఆలా పొందెను. విడిపోయిన ఇద్దరు కలుసుకున్నారు. ప్రేమికుడు తన ఆరాధ్యదైవము ప్రక్కన కూర్చొనెను. ఇటువంటి వ్యక్తులకు నేడు కూడ పండుగే రేపు కూడ పండుగే. వాస్తవానికి ఇటువంటి దాసులకు ఎల్లప్పుడు పండుగే. ఇటువంటి పండుగ జరుపుకునే వారు దైవ సామీప్యము పొందినవారుంటారు. వారి ముఖములు వాడిపోయినట్లుండును. ఆరోగ్యము కూడ అంతంతమాత్రమే, కడ బీదత్వముండును, ప్రాపంచికముగా చాలా దీన స్థితి వుండును. చూచేవారు వీరు పండుగ జరుపుకుంటున్నారని లేదా జురుపుకున్నామని భావించలేరు. మంచి దుస్తులు ధరించేవాడు, రుచికరమైన భోజనములు చేసేవాడు వీరిని చూసి బీదత్వములో మగ్గుతున్న వీరు ఏదైనా పండుగ చేసుకుంటున్నారా? అని భావించును. కాని అసలు పండుగ వారిదే. ఈ ప్రాపంచికుడు తమ దృష్టిలో తమ ఐశ్వర్యములను, సుఖములను, మంచి దుస్తులనే నిజమైన పండుగ భావిస్తు, వాటితో ఆనందపడుతున్నప్పుడు, బీదలు, లేనివారు, బలహీనులుగా కనిపించే మానవులకు అల్లాహ్ తఆలా స్వయంగా తన వద్ద నుండి తినిపించును. ఇతనికి ఎండిపోయిన రొట్టె, సాధారణ ఆహారము అల్లాహ్ తఆలా ఇతనికి తినిపిస్తున్నాడా అని ఒక ప్రాపంచికుడు అనును. అల్లాహ్ తఆలా ఇంత మాత్రమే చేయగలడా? ఇది ఆలోచించే తీరు. అల్లాహ్ తఆలా దయ వలన నాకు ఈ ఎండిపోయిన రొట్టె లభిస్తుందని ఆ నిపేద భావించును. అల్లాహ్ తఆలా కృపానుసారము నేను నేడు కడుపు నింపుకున్నాని అతడు భావించును. అందుకు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుతాడు. ఈ విధంగా అతడు అల్లాహ్ తఆలాకు మరింత చేరువగును. ఈ లేనితనము, బీదత్వము, అల్లాహ్ తఆలాకు తెలిపిన కృతజ్ఞత అతణ్ణి పండుగ నిజమైన ఉద్ధేశమనబడే ఈ స్థాయికి చేర్చును. ప్రాపంచికుడు బాహ్య సుఖములతో ప్రాపంచిక పండుగలో మునిగిపోయి తాత్కాలిక ఆనందము జరుపుకొని అనంతరం ప్రాపంచిక పనుల వలన కలతలో పడిపోవును. కాని ఈ నిరుపేద అల్లాహ్ తఆలాతో భేటి అయి శాశ్వత పండుగ ఆనందమును పొందును. పరలోకములో పండుగకు ఇది కారణమగును. కాని ఇలాంటి పండుగ ఆ పేదలు, నిస్సహాయుల వరకే పరిమితం కాదు. అల్లాహ్ తఆలా సామీప్యము పొందిన దాసులకు కూడ ఈ పండుగ లభించును. అల్లాహ్ తఆలా ప్రాపంచిక వరములను ప్రసాదించిన వారికి కూడ అభించును. వారి బాహ్య దుస్తులు కూడ మంచిగా వున్నవి. మంచి భోజనములు లభించినవి. సున్నత్‌ను ఆచరిస్తు సుగంధము సైతం రుద్దుకుంటారు. చాలా మంచి మంచి సుగంధములు వాడుతారు. ఈ బాహ్య అలంకరణ, అందముతో పాటు వారికి అల్లాహ్ తఆలా సామీప్యము కూడ అంతరంగికముగా లభించివున్నది. అల్లాహ్ తఆలా అందించిన వరములతో వారు స్వయంగా లబ్ది పొందుతు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు అతని దాసుల హక్కులు కూడ చెల్లిస్తారు. అల్లాహ్ తఆలా ఎవరిని ఏ విధంగా కరుణిస్తాడో, ఏ విధంగా తన సాన్నిహిత్యము కల్పిస్తాడో అది అతనికే తెలుసు. ముళ్లపై నుండి నడిపించి కూడ తన వద్దకు పిలిపించుకొనును. మరొక దాసునికి పుష్పముల మండపము నుండి నడిపించుకొని తన వద్ద చోటు కల్పించును. ముళ్లపై నుండి నడిచి వచ్చినవాడే దేవునికి అతిసమీపుడని, నచ్చినవాడని అనేవాడు అవివేకుడు. పువ్వులపై నుండి నడిచి వచ్చినవాడే అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదించబడెనని అనేవాడు సైతం బుద్ధిహీనుడే. ఏ విధంగానైతే అల్లాహ్ తఆలా లక్షణములు భిన్నంగా వున్నాయో అదే విధంగా అతని ద్వారములు కూడ భిన్నంగా వున్నాయి. కొందరు దీనిని అర్థము చేసుకోక అల్లాహ్ తఆలా దాసులపై విమర్శలు సంధిస్తారు.

హజ్రత్ ఖలీఫా అవ్వల్ ఇలా తెలిపేవారని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ చెప్పారు. మస్‌జిద్ అఖ్సాకు ఆనుకొని వున్న గృహము వద్ద నుండి ఒక సారి వారు వెళ్తుండిరి. ఖాదియాన్ నివాసులకు ఇది తెలుసు. లేదా అక్కడికి వెళ్లివచ్చిన వారికి కూడ తెలుసు. ఇది డిప్టీల గృహమని అనబడును. ఇప్పుడు బహుశ ఇది మస్‌జిద్ అఖ్సాలో కలిసిపోయినది. దానిని కోనుగోలు చేయనైనది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని హయాంలో అక్కడ కార్యాలయములు నిర్మించబడెను. జమాఅత్ కొనుగోలు చేసి అక్కడ కార్యాలయములను ఏర్పాటు చేసెను. ఇప్పుడు దానిని మార్చివేశారు కావచ్చును. నాకు తెలిసినంత రవకు అది ఇప్పుడు మస్‌జిద్ అఖ్సాలో కలిసిపోయినది. చెప్పదలచిన విషయమేమనగా ఆ ఇంటి యజమాని ఒక హిందువు. అతడు డిప్టిగా పని చేసియుండెను. మీరు కోపగించుకొననిచో నేను మీతో ఒక విషయము అడగదలచినాను అని అతడెనున. నిస్సందేహంగా అడగమని వారనిరి. అతడిట్లనెను. మిర్జా గారు పలావు, బాదామ్ రసము కూడ సేవిస్తారని నేను విన్నాను. అవును సేవిస్తారు, మా శాసనములో ఇవి పవిత్రమైనవి, ఆరోగ్యకరమైనవి, కావున వీటిని సేవించుటలో ఎలాంటి అభ్యంతరము లేదు, వాటిని సేవించుట ధర్మబద్ధమే అని నేను అతనితో చెప్పానని హజ్రత్ ఖలీఫా అవ్వల్ అనిరి. బదులుగా అతడు చాలా విచారకరమైన ముఖము పెట్టుకొని సన్యాసులకు ఇది ధర్మబద్ధమా? అని అనెను. అవును సన్యాసులకు ఇవి ధర్మ బద్ధమే, దైవ ప్రియులకు ఇవి ధర్మబద్ధమే అని నేను అతనికి చెప్పానని హజ్రత్ ఖలీఫా అవ్వల్ తెలిపిరి. అప్పుడతడు మౌనముగా వెళ్లిపోయెను. కాని ఈ విషయము వలన అతనికి సంతృప్తి కలగలేదని అతని ముఖము తెలుపుతుండెను. మంచి ఆహారము భుజించకపోవడమే అతని దృష్టిలో సజ్జనుల లక్షణముగా వుండెను. ప్రపంచమును పూర్తిగా వీడినవారే దైవ మిత్రులని ప్రాపంచికులు భావించసాగిరి. కాని అల్లాహ్ తఆలా ఇష్టముపై రాజీ అగుట, దానిని పొందుటయే అసలు విషయము. అల్లాహ్ తఆలా మంచి ఆహారము ఇచ్చినచో తినండి, మంచి వస్త్రములిచ్చినచో ధరించండి. బీదరికము, లేనితనము నుండి నడిపించి సామీప్యము ఇవ్వదలచినచో ఈ పరీక్షలో


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

కూడ ఉత్తీర్ణులగుము. తినకపోవడం అల్లాహ్ తఆలా ప్రేమకు సాక్ష్యము కాదు. ఇలాగే మంచి ఆహారము, ఆకలితో వుండుట కూడ అతని సామీప్యానికి నిదర్శదనము కాదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములో మనకు ప్రతి కోణము లభించును. వారు ఆకలితో వున్న సందర్భములు కూడ లభిస్తాయి. సాధారణ ఆహారము సేవించు ఉదాహరణలు కూడ లభిస్తాయి. మంచి మంచి ఆహారము భుజించిన సంఘటనలు కూడ లభిస్తాయి. వారికి లభించిన అల్లాహ్ తఆలా సామీప్యము మరెవరికి లభించలేదు, లభించదు. కనుక వారి ఉదాహరణలు, ఆదర్శములు మన ముందున్నాయి. చెడు ఆహారము తినుట లేక ఆకలితో వుండుట మాత్రమే అల్లాహ్ తఆలాతో సంబంధము కలుగుటకు అనివార్యమైనచో లక్షలాది, కోట్లాది మంది ఆకలితో వుంటున్నారు. కాని వారికి అల్లాహ్ తఆలాతో ఎలాంటి సంబంధము లేదు. ఇలాగే లక్షలాది, కోట్లాది మంది మంచి ఆహారము భుజిస్తున్నారు. కాని వారికి అల్లాహ్ తఆలా ప్రేమ లభించలేదు. కావున అల్లాహ్ తఆలాతో సంబంధమునకు మానవుని ఆహారము, ఆకలి సూచిక కాదు. అల్లాహ్ తఆలా ప్రేమకు సాక్ష్యము అల్లాహ్ తఆలా వ్యవహారమే. ఇది గుర్తుంచుకోవలసిన విషయము. ధనముతో మాత్రమే ఈ ప్రేమ లభించదు లేదా బీదరికము వల్లనే లభించదు. ధనము అనేకులను ఫిర్ఔన్‌గా మార్చెను. అలాగే బీదరికము చాలా మందిని అవిశ్వాసులుగా చేసినది. అందుకే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. బీదరికము, ఆకలి మనిషిని అవిశ్వాసిగా మార్చుతుంది. కావున అల్లాహ్ తఆలా ఇష్టానుసారమున్నదే నిజమైన మార్గము. ఆకలి ద్వారా ఒకరికి తన సామీప్యమును అల్లాహ్ తఆలా ఇవ్వదలచినచో ఆకలితో వుండుటయే అసలైన పుణ్యము. భోజనము తినిపించదలచినచో భోజనము చేయుటయే అల్లాహ్ తఆలా ప్రీతికి కారణమగును. కనుక అల్లాహ్ తఆలా సాన్నిహిత్యము, ప్రేమను పొందగోరు వారు లేదా పొందుతున్న వారు మనకు బాహ్య రూపంలో ఇహలోకములో కనిపిస్తారు. మన మధ్యనే తిరుగుతుంటారు. కాని వారి హృదయములు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లి వుంటాయి. వీరే నిజమైన పండుగ జరుపుకొనువారు.

ఇక రెండవ రకమైన పండుగ జరుపుకొను వారున్నారు. వీరు తమ స్థోమతి ప్రకారము మంచి ఆహారములు కూడ సేవించారు, మంచి దుస్తులు కూడ ధరించారు. సుగంధము, అత్తరు కూడ పెట్టుకున్నారు. పండుగ కానుకలు కూడ ఇచ్చారు, తీసుకున్నారు. తమకు పండుగ లభించిదని వారు సంతోషపడ్డారు. కాని ఆ పండుగ వారితో పశ్చిమ పడమరంత దూరంగా వున్నది. అయినను వారు సంతోషంగా వున్నారు. అయినను వారు పండుగ ఆనందములో మునిగి తేలుతున్నారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఒక సామెత ఇచ్చారు. వారి ఆనందము ఒక బాలుణ్ణి పోలి వున్నది. అతడు తన అమాయకత్వము వలన సర్పమును పట్టుకొంటాడు. దాని ప్రకాశించు కనులను చూసి ఆటబొమ్మగా భావిస్తాడు. అప్పుడతడు కష్టపడి ప్రేమతో దానిని పట్టుకొంటాడు. సర్పము కదలనిచో పిల్లలు కొన్ని సార్లు పట్టుకుంటారు. నాకు చాలా మంచి వస్తువు లభించినదని భావిస్తాడు. ఎప్పుడైతే అతడు ఆనందముతో ఊగుతున్నాడో, ఎప్పుడైతే అతడు సంతోషము, ఉత్సాహముతో ఆగలేకపోతున్నాడో అప్పుడు సర్పపు శరీరములో  విషయము పరుగెత్తుచుండును. అది అతనిని కరిచినచో ఒక్క నిమిషములో అతనిని పరలోకానికి పంపివేయును. కొద్ది సేపటిలోనే అతని ఆనందము మొత్తం అంతమగునని, అతని సంతోషములు అన్నియు మట్టిలో కలిసిపోవునని, అతను ప్రాణాలు కోల్పోవునని అతనికి తెలియదు. ఇదే సామెత ఆనందపడే వారికి వర్తించును. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందిన వారికంటే ఎక్కువ తన అవివేకముతో అతడు ఆనందపడును. ఈ అవివేకము, నిర్లక్ష్యముతో కూడిన ఆనందమును అతడు పండుగగా భావిస్తాడు. కాని ఇది అతని విషాదానికి సూచిక. విచారానికి ముందు సూచిక. అల్లాహ్‌ను మరచి, అతని హక్కులను విస్మరించి, అతని ప్రాణుల హక్కులను మరచి, కేవలం తన సమీపులను ఆనందపరచుటకు కృషి చేస్తూ పండుగ జరుపుకునేవారు వాస్తవానికి అల్లాహ్ అయిష్టతకు గురగుతున్నారు. ఇలా తమ ఇహపరలోకమును చెడగొట్టుకుంటున్నారు. వారు ఏమియును పొందక పోగొట్టుకుంటున్నారు. ఇటువంటి వ్యక్తుల పండుగ నిజమైన పండుగ అనబడదు.

వీరు గాక మరికొందరుంటారు. ప్రస్తావించబడిన ఈ రెండు రకాల ప్రజలలో ఒకరు మేము పండుగ జరుపుకుంటున్నామని భావిస్తున్నారు. అనగా దైవ మిత్రులు కూడ మేము పండుగ చేసుకుంటున్నామని భావిస్తారు. పుణ్యాత్ములు కూడ, హక్కులను చెల్లించువారు కూడ మేము పండుగ చేసుకుంటున్నామని భావిస్తారు. రెండవ రకమైన వారు కూడ నేను చెప్పినట్లు నిజమైన పండుగ లభించని వారు మేము పండుగ చేసుకుంటున్నామని మోసపోతారు. కాని మూడవ రకం మనుషులు కూడ వున్నారు. వీరిద్దరి కంటే వారు పూర్తిగా భిన్నంగా వుంటారు. మేము పాపిష్టులమని వీరికి తెలుసు. చింతన గలదు. ఉపవాసములున్నాము కాని ఉపవాసముల హక్కు చెల్లించలేదని మనసులో ఆలోచిస్తారు. మనసులో ఒక పశ్చత్తాపమున్నది. వీరు నమాజులు చదువుతారు కాని అల్లాహ్ తఆలా తెలిపిన నిబంధనల విధంగా నమాజులు సలుపలేదని మనసులో పశ్చత్తాపము గలదు. ఇటువంటి వ్యక్తులలో ప్రతి ఒక్కరు ఇలా భావించును. ఒక ఆచారముగా, ప్రజలకు చూపించడానికి మంచి దుస్తులు ధరించి పండుగకు వచ్చాను. మంచి ఆహారము కూడ తిన్నాను. కాని అతని మనసు బాధపడుతుండును, అతని మెదడు వ్యాకులత చెందును. అతని ఒక చూపు తన సోదరులపై పడుతుంది. తన అంధకార హృదయముపై పడుతుంది. అతను తింటున్న ప్రతి అన్నం మెతుకు అతనిని కదిలించును. అది అతని నోటి నుండి క్రిందికి జారదు. మంచి తెల్లని దుస్తులు ధరించాడు, కాని వాటిని చూసి నా అంతరము కూడ ఇలాగే వున్నచో, ఇలాగే శుభ్రంగా వున్నచో బాగుండునని అతని మనసు రోధించును. తన సోదరుణ్ణి చూసినచో అతని బలహీనతలు మరింత స్పష్టముగా కనిపించును. అల్లాహ్ తఆలా సామీప్యము కలిగిన వ్యక్తులను చూసినప్పుడు ప్రత్యేకంగా అతడు నా దొంగతనము పట్టుబడినదని భావించును. బహుశ నా పాపములు ఇతనికి కనిపించినవి కావచ్చును. బహుశ ఇతనికి నా బలహీనతలు కనిపించినవి కావచ్చును. తన భార్యా, పల్లలు, మిత్రులు, పొరుగువారిని చూసిన ప్రతి సారి తన ఆత్మను పరిశీలించును. అప్పుడు పశ్చత్తాపపడును, సిగ్గుతో తన తల దించుకొనును. బాహ్యాముగా అతను సభలో పాల్గొనును. కాని మనసులోనే సిగ్గు, పశ్చత్తాపముతో నిండిపోవును. ఈ సమూహములో నేను మాత్రమే నిజమైన పండుగను జరుపుకోలేక పోతున్నానని ఆలోచించును. ఎటాకాకుండా వుండిపోయానని అతని మనసు నిందించును. నిర్లక్ష్యము, అవివేకముతో పండుగ జరుపుకున్న వారిలో చేరలేదు. దైవముతో కలిసిన ఆనందముతో పండుగ జరుపుకున్న వారిలోను చేరలేదు. అనంతరం ఇట్లు ఆలోచించును. నేను బాహ్యాముగా పండుగ జరుపుకొన్నచో అంతరమున కూడ జరుపుకొను అనుగ్రహము అల్లాహ్ తఆలా ఇవ్వవచ్చును. అల్లాహ్ తఆలా ఎలాగైతే నా బాహ్యామును దాచి పెట్టెనో నా అంతరంగికమును కూడ దాచి పెట్టవచ్చును. దాసులను కరుణించు, క్షమించువాడైన అల్లాహ్ తఆలా తన దాసులను నిరాశపరచడు. అల్లాహ్ తఆలా లభించినప్పుడే నిజమైన పండుగ అగును. కాని నాకు ఇది లభించడం లేదని దాసుడు భావించినప్పుడు నీ కర్మలు ఎలాంటివని మనసు అతనిని పదే పదే నిందించును. కావున అతడు పశ్చత్తాపపడును, అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లును. సిగ్గు పడును. పశ్చత్తాపము అతనిని కలతకు గురిచేసినప్పుడు అల్లాహ్ తఆలా పరుగెత్తుకొని అతని వద్దకు వచ్చును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎడారిలో తన ఆహారము, నీరు మోస్తున్నటువంటి తన ఒంటె తప్పిపోయి అకస్మాత్తుగా లభించినప్పుడు ఆ వ్యక్తి ఎంత సంతోషపడునో అంత కంటే దాసుని పశ్చత్తాపము వలన అల్లాహ్ తఆలా సంతోషపడును. అల్లాహ్ తఆలా తన దాసుని నిరాశ, పశ్చత్తాపమును వృథా కానివ్వడు. కాళ్లు చేతులు వున్న సజ్జనులు నడుచుకొంటూ తన వద్దకు వచ్చారని అల్లాహ్

తఆలాకు తెలుసు. ఎందుకనగా అల్లాహ్ తఆలా వారిని అనుగ్రహించెను. కాని కాళ్లు చేతులు వున్నటువంటి మరి కొందరు తమ కాళ్లపై నడిచి వచ్చారు కాని ఇతరులకు చూపించుటకు పుణ్యములు చేశారు. వీరు రెండవ రకం ప్రజలు. వీరు నడిచి షైతాన్ వద్దకు చేరుకున్నారు. కాని కాళ్లు లేని దాసులు, నడుచుటకు శక్తి లేని వారిని కరుణించి అల్లాహ్ తఆలా స్వయముగా నడుచుకొంటూ వారి వద్దకు వచ్చును. ఎందుకనగా అతడు విశేషంగా పశ్చత్తాపము, సిగ్గును వ్యక్తపరుస్తూ ఇస్తిగ్ఫార్ చేస్తూ క్షమాపణ కోరుతున్నాడు. ఇతడు పడివున్నందున ఇతనిని పైకి లేపుతానని అల్లాహ్ అతనికి సహకరించును.

కావున మొదటి రకం వారిలో మనము చేరకున్నను కనీసం మూడవ రకం వారిలో మనము చేరుటకు ప్రయత్నించవలెను. ఇది కూడ నిందించదగ్గ స్థాయి కాదు లేదా తక్కువ స్థాయి కాదు. దీని వలన మానవుని స్థాయి పడిపోవునని భావించరాదు. సంపూర్ణ కోరిక, పరిపూర్ణ వినయ వధేయత, పూర్తిగా మోకరిల్లుట, మిక్కిలి దుఃఖము, పరిపూర్ణ బాధ మానవునికి కలిగినప్పుడు అతడు అల్లాహ్ తఆలా ప్రియునిగా మారును. కావున మనము రెండవ రకం పండుగ జరుపుకొను వారిలో చేరకూడదు. ఎందుకనగా వారు కేవలం త్రాగడం, తినడం, ప్రాపంచిక ఐశ్వర్యములో మునిగితేలుతారు. అల్లాహ్ తఆలాను పొందిన వారిలో మనము చేరవలెను. లేదా కనీసం ఇంకా అల్లాహ్ తఆలా వరకు చేరుకుండా అక్కడే పడిపోయి పశ్చత్తాపము, సిగ్గుతో హృదయములు ముక్కలు ముక్కలు అయి, తమ బాధ, దుఃఖము వలన తమను తాము ఎంతో నాశనమునకు గురిచేసుకున్నందున దైవ సింహాసనము కంపించిపోయిన వారిలో మనము చేరుటకు ప్రయత్నించవలెను. సంహాసన యజమాని స్వయముగా నడుచుకొంటూ వారి వద్దకు వచ్చెను. వారిని లేపి ప్రేమపూర్వకంగా తన వద్ద కూర్చొన బెట్టుకొనెను. మొదటి రకం పండుగ మనకు లభించవలెను లేదా మూడవ రకం పండుగ మనకు లభించవలెనని సదా దుఆ, ప్రయత్నము చేయవలెను. ఇదే పండుగ నిజమైన ఆనందములు కలిగించు పండుగ. ఇదే పండుగ ఖర్చు చేయించు బదులు వరములను ప్రసాదించును. రెండవ రకం పండుగను నిజమైన పండుగగా భావించే వారిని కూడ చైతన్యపరచి నిజమైన పండుగ గురించి అర్థమయ్యేలా చెప్పవలెను. ఈ కాలములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని ద్వారా మనకు లభించిన ఈ నిజమైన సందేశమును ప్రపంచమునకు అందించుటకు ప్రయత్నించండి. ప్రపంచము నుండి చీకటి మేఘాలు దూరమగుటకు మానవునికి అల్లాహ్ తఆలా హక్కులు, అతని దాసులను హక్కుల నిజమైన భావము తెల్పండి. తద్వారా సన్మార్గ సూర్యుడు తన కిరణాలతో ప్రపంచమును ప్రకాశింపజేయును. ఫలితముగా అల్లాహ్ తఆలా నిజమైన దాసులు ప్రపంచములో ఏర్పడుదురు. అప్పుడు మన పండుగలు నిజమైప పండుగలు అగును. ఇటువంటి పండుగను చూచుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

దుఆ చేయండి. మతము పేరున హింసలను ఎదుర్కొంటున్న వారి కొరకు, బంధించబడిన వారి కొరకు దుఆ చేయండి. దైవ మార్గములో ఖైదీలుగా వున్న వారు త్వరగా విడుదల అగుటకు దుఆ చేయండి. ఫలితముగా వారు స్వేచ్ఛతో పండుగ జరుపుకోగలరు. ముస్లిం సమాజము కొరకు దుఆ చేయండి. శాంతి కొరకు చాలా దుఆలు చేయండి. ప్రపంచ నాయకుల కొరకు దుఆ చయండి. వీరు తమ తాత్కాలిక మనశ్శాంతి కొరకు ప్రపంచమును వినాశనము వైపు తీసుకెళ్తున్నారు, ఈ మహమ్మారి వ్యాధి వలన అల్లాహ్ తఆలా వైపు మోకరిల్లుటకు బదులు తమ చర్యల వలన అతని కోపమును ఆహ్వానిస్తున్నారు. ప్రపంచమును అల్లాహ్ తఆలా వైపు ఆహ్వానించుటకు ప్రయత్నిస్తు దుఆల పై చాలా శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. తమ ఈ కర్తవ్యమును ప్రతి అహ్మదీ సదా గుర్తుంచుకోవలెను. దానిని నెరవేర్చుటకు ప్రయత్నించవలెను. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్).

సందేహాస్పదములో చిక్కుకొని, మనోవాంఛలకు బానిసలై అంధాకార కూపంలో నక్కిన ఓ జనులారా! కేవలం ఇస్లాం నామము, ఇస్లాం ఆచారములపై గర్వించకుము. నేటి కాలంలో మీ స్వేచ్ఛాయుతమైన సౌఖ్యము, మీ వర్తమాన సంక్షేమము మరియు మీ జీవిత ఆశయము మీరు కొనసాగిస్తున్న ఈ సంస్థల స్థాపనలలో, పాఠశాలల ఆవిష్కరణల లో లేవని గ్రహించండి. ఈ ప్రయత్నముల వలన ఆరంభములో లాభము చేకూర్చినను, ప్రగతికి ప్రథమ సోపానమైనట్లు కన్పించినను, ఆశయ సాధనకు చాలా దూరంలో నున్నవి. అయినప్పటికి ఈ ప్రయత్నముల వలన మీ మేధస్సులో చురుకుతనం పెరుగవచ్చును. శరీరంలో ఉత్సాహం కలుగచ్చును, పదునైన ఆలోచనలు పరుగెత్తవచ్చును. మరియు పసలేని సంభాషణలకు అలవాటు పడవచ్చును. లేదా పండితుడు, విద్యావంతుడు అని బిరుదు పొందవచ్చును. అంతేగాకా చాలా కాలం విద్యను అభ్యసించడం వలన కొంత మేరకు ఆశయ సాధనలో సహాయకుడు కావచ్చును. కాని ఏ విధముగానైతే సామెత చెప్పుకున్నట్లు ఇరాక్ నుండి ఔషధము తెచ్చేవరకు రోగి మరణించినట్లుగా స్థితి యుండును. అందుకే మేల్కొనుము. వివేకము ప్రదర్శింపుము, తడబడకుము, భక్తిహీనత అవిశ్వాసముతో మీరు పరలోకమునకు ప్రయాణించకుము. అల్లాహ్ తప్పించు గాకా! నామ మాత్రపు విద్యాభ్యాసములపైన పరలోక సౌఖ్యములు అసాధ్యమని ఖచ్చితముగా విశ్వసించండి. అంతేగాకా సందేహాస్పదమైన మలినాలను శుభ్రపరుచుటకు ఆకాశ కాంతి తప్పక వెల్గొందవలెను. తద్వారా అత్యాశను చల్లార్చి, అల్లాహ్ యొక్క స్వచ్ఛమైన ప్రేమానురాగాలను, సత్యమైన విధేయత వైపునకు గైకొని పోవును. ఒక వేళ నిన్ను నీవు ప్రశ్నించుకున్నట్లయితే ఒక్క క్షణంలోనే ఆధ్యాత్మిక మార్పుకు కారణమగు నిజమైన సంతృప్తి, నిజమైన ప్రశాంతత, నేటి వరకు మీరు పొందలేదనే సమాధానం మీకు లభించును.

## ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**" మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్దేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz